విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 07 నవంబరు 2024 8 పేజీలు

ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరు

సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్

విశాలాంధ్ర-తాడికొండ : ఎన్నికల హామీలు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు సీపీఐ పోరు కొనసాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ అన్నారు. పొన్నెకల్లు గ్రామ సీపీఐ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గస్థాయి సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జంగాల మాట్లాడారు. ఎన్నికల హామీలు కార్యక్రమంలో భాగంగా పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని కోరారు. శ్రమజీవులకు అండ సీపీఐ అన్నారు. గ్రామాలలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగాయని, సగటు మానవుడు బ్రతికే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. దేశ ప్రధాని మోదీ పేదల పొట్టలు కొట్టి బడా పారిశ్రామిక వేత్తలైన అదానీ, అంబానీలకు ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సంఘ పరివార్ శక్తులు మతోన్మాద దాడులకు తెగబడుతున్నారని అన్నారు. సీపీఐ మతసామరస్యాన్ని కాపాడుతుందన్నారు. జగన్, పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోదీ కపందహస్తాలలో బందీ అయ్యారని మిగతా 2 లో ...

వ్యవసాయ కార్మిక సంఘాన్ని

బలోపేతం చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ చేసిన నిర్ణయాలను గురించి గ్రామ స్థాయి నుంచి వ్యవసాయ కార్మిక సంఘం మహిళా విభాగాల నిర్మాణం చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం బూరుగగూడెం గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక మహిళలను సమీకరించి వారినుద్దేశించి కోటేశ్వరరావు మాట్లాడారు. గ్రామీణ పేదల సమస్యలపై వీరోచితమైన పోరాటాలు నిర్వహించి, ఎన్నో విజయాలను సాధించి, వారి హక్కుల సాధన కోసం నిర్విరామంగా ఉద్యమిస్తున్న భారతీయ ఖేత్ మిగతా 2 లో ...

సచివాలయాల్లో రాత్రుళ్లు ఎమ్మెల్సీ ఓట్ల నమోదు !

వివరాలు 2 లో ...

సెలవుపై వెళ్లిన మొవ్వ పీహెచ్‌సీ డాక్టర్

వివరాలు 3 లో ...

భూ పోరాట యోధుడు కాకర్ల గోపీచంద్

వివరాలు 4 లో ...

ఎఫ్ఎల్ఎన్, స్కూల్ లీడర్‌షిప్ ట్రైనింగ్‌ను రద్దు చేయాలి-6

నేడు తాళ్లాయపాలెంలో

సీఎం చంద్రబాబు పర్యటన

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభంలో పాల్గొననున్న సీఎం

విశాలాంధ్ర-తుళ్లూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం రాజధాని అమరావతి పరిధిలోని మందడం శివారు గ్రామం తాళ్లాయపాలెంలో 400/220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ట్రాన్స్‌కో జెఎండీ కీర్తీ చేకూరి పరిశీలించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, భద్రత ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాష, గుంటూరు ఆర్డిఓ కె.శ్రీనివాసరావు, ఎంపీడీఓ శిల్ప, తహశీల్దార్ సుజాత పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు వస్తుండడంతో అధికారులు రోడ్డు మరమ్మతులు చేపట్టారు. తాళ్లాయపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ వెళ్లే మార్గంలో రోడ్లపై ఉన్న గుంతలను తారుతో పూడ్చివేశారు. పారిశుధ్య కార్మికులు రహదారులకు ఇరుపక్కలా పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంను తొలగించారు. సభా ప్రాంగణం వద్ద నేలను చదును చేశారు. సభా వేదిక మిగతా 2 లో ...

శుద్ధమైన మంచినీరు సరఫరా

కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని ప్రజలకు శుద్ధమైన మంచినీరు సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం నగరంలోని హెడ్ వాటర్ వర్క్సను తనిఖీ చేసి ఫిల్టర్ బెడ్లు, బురద నీటిని శుభ్రం చేస్తున్న క్లారిఫైయర్లను పరిశీలించారు. రెండు హైస్పీడ్ సబ్మెర్సిబుల్ సీవేజ్ పంపులను విజయవాడ నుండి కొనుగోలు చేసి తెప్పించామని, వాటి ద్వారా బురదను తొలగించే ఏర్నాట్లు చేశామని మున్సిపల్ కమిషనర్ బాపిరాజు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కృష్ణా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత సోమవారం నగరంలోని భాస్కరపురం, రాజుపేట, గొడుగుపేట, హౌసింగ్ బోర్డు కాలనీల్లోని ప్రజలు నగరంలో సరఫరా చేస్తున్న మంచినీరు దుర్వాసన వస్తుందని, రంగు మారిపోయిందని ఫిర్యాదు చేశారన్నారు. వెంటనే నీటి ట్రీట్మెంట్ ప్లాంటును ఆడిట్ చేయించామని, క్లారిఫై లోకేటర్లో బురద ఉన్నట్లు కనపడిందని, దానిని మొత్తం తీయించే ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. డంపింగ్ యార్డ్ కోసం కృష్ణా విశ్వవిద్యాలయంకు రెండు కిలోమీటర్ల దూరంలో కటాయించిన 13.40 ఎకరాల స్థలాన్ని వినియోగంలోకి తేవాలని కలెక్టర్ కమిషనర్ బాపిరాజుకు సూచించారు. ఈ తనిఖీలో మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డీఈ కుబియా నాయక్, ఏఈ తేజశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్‌హెచ్ఎంఎస్ ప్రచార రథం ప్రారంభం

యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి : సీపీ రాజశేఖరబాబు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఇంటికి తాళం వేసి ఊరు వెళ్తున్నారా అయితే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్ఎంఎస్) యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందే. దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు వహించమని నగర పోలీసులు సూచిస్తూన్నారు. దొంగతనాలు అరికట్టేందుకు లాక్డ్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్ఎంఎస్) ప్రచార రథం, పోస్టర్‌ను బుధవారం పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్టర్ అవ్వాలన్నారు. ఎప్పుడైనా ఇళ్ళకు తాళం వేసి ఊరు వెళ్లే సమయంలో యాప్‌లో పోలీస్ వాచ్ రిక్వేస్ట్‌ను ఎంపిక చేసుకోవాలని, ఏ రోజు ఊరు వెళ్లే తేదీ, తిరిగి ఎప్పుడు వస్తారో వివరాలను 9440906878 నంబర్‌కు టెస్ట్ మెసేజ్ పంపాలన్నారు. అనంతరం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కంట్రోల్ రూంకు సందేశం చేరుతోందన్నారు. కంట్రోల్ రూం వారు సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వడం జరుగుతోందన్నారు.

100 శాతం బీమా క్లైమ్స్‌పై దృష్టి పెట్టండి

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డా.నిదిమీనా

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో వరద ప్రభావిత ప్రాంత ప్రజల వాహనాలు, వివిధ ఆస్థి నష్టాలకు 100శాతం బీమా క్లైమ్స్ పరిష్కారంపై దృష్టి పెట్టాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డా.నిదిమీనా బీమా సంస్థలకు సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బుధవారం బీమా ప్రతినిదులతో సమావేవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 98.20శాతం వాహన క్లయిమ్స్ చేయటం జరిగిందన్నారు. విడిబాగాలు పెండింగ్‌లో ఉండటంతో పలు క్లైయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీటిని త్వరితగతిన పరిష్కరించి సెటిల్‌మెంట్ పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో లక్ష్మీనరసింహ, మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ ప్రవీణ్, జీఎం-డీఐసీ బీ.సాంబయ్య, వివిధ బీమా కంపెనీల ప్రతినిదులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు పోరు

విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజలపై విద్యుత్ భారం రూ.18 వేల కోట్లు పడిందన్నారు. ఇసుక సరఫరాలో వైసీపీ, టీడీపీ వైఖరి ఒకే విధంగా ఉందన్నారు. డిసెంబర్ 26న సీపీఐ శత జయంతి ఉత్సవాలను అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పచ్చల సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్ రావు, నాయకులు రామినేని రామారావు, గుర్రంకొండ సత్యానందం, రేపూడి శ్రీనివాసరావు, ఖమ్మంపాడు దేవుని దయ, తోకల అనురాధ, జయమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాలి

మజ్దూర్ యూనియన్ (బీకేఎంయూ)కు అనుబంధంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాన్ని గ్రామ స్థాయిలో ప్రత్యేక మహిళా విభాగాలు ఏర్పాటు చేయటం ద్వారా సంఘాన్ని మరింత బలోపేతం చేసి ఉద్యమాలను విస్తృతం చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహిస్తున్న అన్ని పోరాటాల్లోనూ మహిళల పాత్ర చాలా కీలకంగా ఉన్నందునే పోరాటాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని వివరించారు. అంత ప్రాధాన్యత కలిగిన మహిళలను పురుషులతో పాటు సమానంగా ప్రోత్సహించి అన్ని స్థాయిల్లో పెంచే విధంగా ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయటం అత్యంత ఆవశ్యకం అన్నారు. అందుకు మహిళలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమానికి మహిళా నాయకులు జమ్మి వెంకటరత్నమ్మ, జంగం ఇందిరమ్మ, మొండ్రు అక్కమ్మ, దాసరి నాగేశ్వరమ్మ, దాసరి చిన్నమ్మ, జమ్మి నాగమణి తదితరులు నాయకత్వం వహించారు. స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జమ్మి వెంకటేశ్వరరావు, పిల్లి రవిబాబు, జంగం అర్జున రావు, పిల్లి వెంకట రత్నం తదితరులు సహకరించారు.

నేడు తాళ్లాయపాలెంలో సీఎం చంద్రబాబు పర్యటన

వద్ద పొద్దుపోయాక కూడా పనులు కొనసాగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరుగుతున్న ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. ట్రాన్స్ కో అధికారులతో మాట్లాడారు. విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభానికి చంద్రబాబు వస్తున్నందున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలిరావాలని శ్రావణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దనేకుల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన శిక్షణ శిబిరం కేంద్రాన్ని ప్రారంభించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : విశ్వకర్మ యోజన శిక్షణాసి శిక్షణ శిబిరం కేంద్రాన్ని జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ప్రారంభించాలని కృష్ణాజిల్లా బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా అసంఘటిత కార్మికులకు నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన విశ్వకర్మ యోజన శిక్షణ కేంద్రాన్ని(ప్రభుత్వ ట్రైనింగ్ సంస్థ అయిన నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆంధ్ర ప్రదేశ్ నాక్ ఏపీ) వారిచే కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో ప్రారంభించాలని ఆ సంఘం నాయకులు టీ. నాగేశ్వరరావు, మోదుమూడి నాగరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మచిలీపట్నంలో పోర్టు నిర్మాణం పనులు జరుగుతున్న సందర్భంగా మరియు భవన నిర్మాణాలు రైల్వే ట్రాక్ పనులు జరుగుతున్న సందర్భంగా వేలాదిమంది భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారు. కనుక వీరిలో నైపుణ్యమా అభివృద్ధి చేయుట కోసం మచిలీపట్నంలో విశ్వకర్మ యోజన భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ కేంద్రాన్ని దర్శనం ప్రారంభించాలని కోరారు.

ఉత్కర్ష ఎస్ఎఫ్బీ సస్టైనబిలిటీ రిపోర్ట్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ: ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి తన తొలి సస్టైనబిలిటీ రిపోర్ట్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. పర్యావరణ, సామాజిక పాలన సూత్రాలను దాని ప్రధాన కార్యకలాపాలలో ఏకీకృతం చేసే దిశగా బ్యాంక్ ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందనీ బ్యాంకు డైరెక్టర్ గోవింద్ సింగ్ చెప్పారు. యూ సస్టైన్ పేరుతో రూపొందించబడిన ఈ సమగ్ర నివేదిక, స్థిరమైన అభివృద్ధి, బాధ్యతాయుతమైన బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడంలో బ్యాంక్ వ్యూహాత్మక కార్యక్రమాలను, విజయాలను హైలైట్ చేస్తుందన్నారు. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్‌లో, స్థిరమైన బ్యాంకింగ్ అనేది ఒక బాధ్యత మాత్రమే కాకుండా తమ వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృష్టించే మార్గమని తాము నమ్ముతున్నామని చెప్పారు. ఈ నివేదిక మన కాలంలోని పర్యావరణ, సామాజిక సవాళ్లను పరిష్కరిస్తూ ఒక స్థితిస్థాపకంగా, సమ్మిళిత ఆర్థిక పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి తమ అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. పూర్తి సుస్థిరత నివేదిక ఇప్పుడు బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందనీ, వాటాదారులు ప్రజలు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ డాట్ ఉత్కర్ష డాట్ బ్యాంక్ ను సందర్శించాల్సిందిగా కోరారు.

సచివాలయాల్లో రాత్రుళ్లు ఎమ్మెల్సీ ఓట్ల నమోదు!

- నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు
- అర్ధరాత్రి 12 గంటల వరకు నిర్బంధంగా డిజిటల్ అసిస్టెంట్లతో నమోదు
- అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న ఎంపీడీవో బక్కా విగ్గిన్స్

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదు ప్రక్రియను నిబంధనలకు విరుద్ధంగా సచివాలయాల్లో బుధవారం రాత్రి గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించారు. సాధారణంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల ప్రక్రియను మొదటి దశగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను అభ్యర్థులు సొంతంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి వారి యొక్క ధ్రువీకరణ పత్రాలను తహశీల్దార్ ఆఫీస్‌లో అందజేయాల్సి ఉంటుంది. కానీ దీనికి విరుద్ధంగా ఎమ్మెల్సీ ఓట్లనమోదు ప్రక్రియ 6వ తేదీ చివరి రోజు కావడంతో ఎంపీడీవో విగ్గిన్స్ సచివాలయాల్లో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లను నమోదు ప్రక్రియ నిర్వహించాలని హుకుం జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదంతా ఒకవైపు అయితే సచివాలయ సిబ్బంది పని వేళలు ఐదు గంటల 30 నిమిషాలకు ముగియనుండగా, అలాంటిది రాత్రి 8 గంటల నుంచి 12 గంటల వరకు నిర్బంధంగా సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్సీ ఓట్లు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ నిర్వహించడం గమనార్హం. సచివాలయ సిబ్బందిలో కొంతమంది ఆడవారు, పిల్లలు ఉన్నా కొంతమంది స్త్రీలు ఉన్నారు, వారు రాత్రి సమయంలో రావడానికి ఇబ్బంది పడినప్పటికీ వారు ఇబ్బందిని సైతం పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి ఉత్తర్వులను సిబ్బందికి జారీ చేయకుండా అనధికారికంగా ఎంతవరకు సమంజసమని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా ఇలా ఉంటే ఇలాంటి ప్రక్రియ విధంగా ముందు ఎన్నడూ లేని విధంగా ఎంపీడీవో బక్కా విగ్గిన్స్ అత్యుత్సాహంతో ఇదంతా నిర్వహిస్తున్నట్లు సమాచారం.

వంట ఏజెన్సీని తొలగిస్తే ఊరుకోం : తుమ్మ

విశాలాంధ్ర-పెడన: పెడన పట్టణం 4 వ వార్డు ఉర్దూ స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వంట ఏజెన్సీ ముంతాజ్ జహు (నసీమా)ను అక్రమంగా తొలగిస్తే చూస్తూ ఊరుకోమని సీపీఐ పెడన పట్టణ కార్యదర్శి తుమ్మ చిన్న కొండయ్య అన్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి -2 కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తుమ్మ చిన్న కొండయ్య మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న వంట ఏజెన్సీ నసీమాను ప్రధానోపాధ్యాయులు తొలగించడం చేస్తున్న ప్రయత్నాలు ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. నిత్యవసర రేట్లు పెరిగిపోయి కూరగాయ ధరలు భగ్గుమంటున్న నేపథ్యంలో వంట ఏజెన్సీల పరిస్థితి మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారయిందని కొండయ్య అన్నారు. వంట ఏజెన్సీ ముంతాజ్ జహూ (నసీమాను) 1/11/24 రోజున వంట ఆపిన విషయాన్ని పాత్రికేయులు ఎంఈఓ 2 వై వి హరినాథ్ వివరణ కోరగా అటువంటిదేమీ నా దృష్టికి రాలేదని ఆయన బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కుర్మా విగ్నేశ్వరరావు, పెడన మండల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మొలతాటి రాజారత్నం, సెక్రటరీ కట్ట రాజకుమారి, యూనియన్ సభ్యులు బేగం, హసీమ, కాకర్లమూడి వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

RELIGARE Values that bind | HOME LOANS

రిజిస్టర్డ్ ఆఫీస్ :1407 వద్ద 14వ అంతస్తు, చిరంజీవ్ టవర్ 43, నెహ్రూ ప్లేస్, న్యూఢిల్లీ-110019.
కార్పొరేట్ఆఫీస్ :8వ అంతస్తు, మ్యాక్స్‌హౌస్, బ్లాక్ఎ, దా.ఝామార్గ్, ఓఖ్లా ఫేజ్3, ఓఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూఢిల్లీ-110020.
CIN No: U74899DL1993PLC054259, website: www.rellgarehomeloans.com

ఇ-వేలం/అమ్మకపు ప్రకటన

సర్ఫేసీ చట్టం 2002 సెక్షన్ 13(2) కింద అధీకృత అధికారి ఈక్రింది పట్టికలో పేర్కొన్న విధంగా జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజులలో గా బ్యాంకునకు బకాయి పడిన రుణ మొత్తాలను చెల్లించడంలో కింద ప్రస్తావించిన రుణగ్రహీత విఫలమైనందున ఎం/ఎస్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇకమీదట "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" గా చదుకొనేది) కు తాకట్టు పెట్టబడిన స్థిర ఆస్తులను సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (సర్ఫేసీ చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధనలు 8(6) & 9 కింద ఇ-వేలం విక్రయం నిర్వహించేందుకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 నిబంధన 8(1) నిబంధనలు మరియు సర్ఫేసీ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) యొక్క నిబంధనల కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి అధీకృత అధికారి ఈ కింద ప్రస్తావించిన తాకట్టుపెట్టబడిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. **ఆ తరువాత కూడా బ్యాంకునకు కింద పేర్కొన్నట్లుగా రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైనందున బ్యాంకు అధీకృత అధికారి షెడ్యూల్డ్ ఆస్తి/లు ను 'ఎక్కడ ఉన్నవి అలాగే', 'ఏముంటే అది' మరియు 'అక్కడ ఉన్నది ఏదైనా' ప్రాతిపదికపై ఈ కింద పేర్కొన్న నియమ నిబంధనలపై ఉద్దేశిత కొనుగోలు దారులనుండి** కింద ప్రస్తావించిన ఆస్తి/లు కొరకు 'బిడ్స్ ఆహ్వానించుట కమ్ వేలం' ప్రక్రియలో విక్రయించాలని నిర్ణయించడమైనది.

వ. సం.	రుణగ్రహీత (లు) పేరు & చిరునామా	నోటీసు తేదీ & స్వాధీనత తేదీ	ఆస్తి వివరాలు	రిజర్వు ధర / ఇఎండి
1	**సాధు వెంకట శ్రీధర్ తండ్రి వెంకటసుబ్బారావు మరియు వసుంధర ఎం తండ్రి రావు మల్లికార్జున మాజేటి ఇద్దరి నివాస చిరునామా:** ఆర్/ఓ. డి.నం.1-4-74/3 ఎఫ్ అరవింద స్ట్రీట్, విద్యాధరపురం, విజయవాడ అర్బన్, కామకోటినగర్, కృష్ణా విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012 **మరియు** డి.నం. 1-4-74/34, అరవిందరావు రోడ్డు, విద్యాధరపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012 నందు కూడా. **హామీగా ఉన్న బకాయి మొత్తం (రూ.లలో):- 18.11.2022 నాటికి రూ.14,68,273.53/-** (పద్నాలుగు లక్షల అరవైఎనిమిది వేల రెండువందల డెబ్బైమూడు రూపాయల యాభైమూడు పైసలు మాత్రమే) + భవిష్యత్తు వడ్డీ & వ్యయాలు.	సర్ఫేసీ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద జారీచేసినచ నోటీసు తేదీ: **21.11.2022** మరియు అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనత తేదీ: **27.02.2024**	**ఆస్తి వివరాలు:** ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి, ఎస్ఎస్ఎస్ కాలనీ, డోర్‌నం.3-19 దగ్గర, సాయి ఎన్‌క్లేవ్, ఆర్.ఎస్.నం.89/1లో 21 చదరపుఅడుగుల పార్కింగ్ ఏరియా, 149 చదరపు అడుగుల ఉమ్మడి ప్రదేశం, 746.60 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో 940చదరపు అడుగుల కొలతతో మూడవ అంతస్తు, ఫ్లాట్‌నం. 306 ఆధారంగాఉన్న ఆస్తి యావత్తు. హద్దులు: ఉత్తరం: స్టెయిర్‌కేస్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఉమ్మడి కారిడార్ & లిఫ్ట్, పడమర: ఓపెన్ టు స్కై	రూ. **10,56,091/-** / రూ. **1,05,609/-**

ఆస్తి తనిఖీ: 02.12.2024 ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గం.లు.

బిడ్ సమర్పణకు చివరితేదీ: 03.12.2024, సాయంత్రం 5.00 గం.ల వరకు.

ఇ-వేలం తేదీ: 04.12.2024 ఉదయం 11.00 గం.లనుండి మధ్యాహ్నం 1గంట వరకు ప్రతిసారి 5నిమిషాల పొడిగింపుతో.

విక్రయం యొక్క నియమ నిబంధనలు: 1) పై ఆస్తి యొక్క పూర్తి వివరములు అధీకృత అధికారి వద్ద అందుబాటులో ఉన్నవి. ఆస్తులు/పత్రాలను అధీకృత అధికారితో తేదీ మరియు సమయం నిర్ధారించుకున్న తర్వాత తనిఖీ చేసుకోవచ్చును. 2) ఇ-వేలం ఎం/ఎస్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం.68, గుర్గావ్, హర్యానా, పిన్-122003 ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. 3) ఉద్దేశిత బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనడానికిముందుగా చెల్లుబాటయ్యే ఇ-మెయిల్ ఐడీ కలిగియుండాలి మరియు www.bankeauctions.com నందు తమ పేర్లను నమోదుచేసుకుని ఎం/ఎస్. సి- ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌నుంచి యూజర్ ఐడీ, పాస్వర్డ్ పొందాలి. 4) ఉద్దేశిత బిడ్డర్లు ఎం/ఎస్. సి- ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌నుంచి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును. (సంప్రదించాల్సిన వ్యక్తి: శ్రీ ధరణికృష్ణ, మొబైల్ నం.:919948182222, Delhi@c1india.com లేదా Support@bankeauctions.com, హెల్ప్‌లైన్ నం:7291981124,25,26)) 5) ఉద్దేశిత బిడ్డర్లు ధరావత్తు సొమ్ము డిపాజిట్ (ఇఎండి)ని ఎలక్ట్రానిక్ మోడ్/ఆర్‌టీజీఎస్/నెఫ్ట్ ఫండ్ ద్వారా కరెంట్ ఎకౌంట్ నం.: 15280200004845 బ్యాంకుపేరు: ఫెడరల్ బ్యాంక్, లబ్ధిదారు పేరు : **రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**, ఐఎఫ్ఎస్‌సి కోడ్: FDRL0001528 కు బదిలీ చేయవలెను. ఇఎండి చెల్లింపు చెక్/డిమాండ్‌డ్రాఫ్ట్ ద్వారా అంగీకరించబడదని దయచేసి గమనించగలరు. 6) రిజర్వు ధరకు తక్కువగా ఉన్న/ఇఎం మొత్తం లేని బిడ్లు అంగీకరించబడవు. బిడ్డర్లు తమ తదుపరి బిడ్ మొత్తాన్ని లాట్‌కు రూ.5000 గుణిజాలలో పెంచుకోవచ్చును. 7) విజయవంతమైన బిడ్డర్ బిడ్ మొత్తంలో 25% (ఇఎండి సహా) మొత్తాన్ని ఢిల్లీలో చెల్లుబాటయ్యేలా **"ఎం/ఎస్ రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్"** పేరుతో తీసిన డిమాండ్ డ్రాఫ్ట్/చెక్ ద్వారా అదే రోజున డిపాజిట్ చేయవలెను. మరియు మిగిలిన మొత్తాన్ని బ్యాంకు విక్రయాన్ని ధ్రువపరిచిన 15 రోజులలో విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. ఉద్దేశిత బిడ్డర్లు చెల్లించిన ఇఎండి అలాగే విక్రయ ధరపై వడ్డీ చెల్లించబడదు. విజయవంతమైన బిడ్డర్ విక్రయ నిబంధనలను అనుసరించడంలో విఫలమైనా లేదా ఏదైనా తప్పులకు పాల్పడినా ఇఎండి లేదా విక్రయ ధరలో 25% ను "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" ద్వారా జప్తు చేయబడును. 8) విజయవంతమైన బిడ్డర్ 'విక్రయ సర్టిఫికెట్' రిజిస్ట్రేషన్ కొరకు మున్సిపల్ కార్పొరేషన్ లేదా ఏదైనా ఇతర అథారిటీలకు చట్టబద్ధ బకాయిలు/పన్నులు/ బిల్లులు మొదలైనవి మరియు స్టాంప్ డ్యూటీకి చెల్లించాల్సిన ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైనవాటితో సహా అన్ని ఖర్చులను భరించవలెను. 9) ఆఫర్ చేయబడిన ఆస్తి లేదా ఏదైనా ఇతర బకాయిలు అనగా.. నీరు/విద్యుత్ బకాయిలు, ఆస్తి పన్ను లేదా ఇతర చార్జీలు ఏవైనా ఉంటే వాటికి సంబంధించి ఏదైనా అథారిటీ నుండి లేదా ఏదైనా ఇతర చట్టం కింద ఏదైనా అనుమతి/ఎన్‌ఓసి తీసుకొనుటకు బ్యాంకు ఎటువంటి బాధ్యత వహించదు. 10) విక్రయానికి పెట్టిన స్టాంప్ డ్యూటీ/రిజిస్ట్రేషన్ ఫీజు సహా ఏవైనా చెల్లించాల్సినవి, బకాయిలు, పన్నులు, వ్యాట్, టీడీఎస్ ఛార్జీలు లేదా ఇతరత్రా ఏమైనా కొనుగోలుదారు మాత్రమే భరించవలెను. 11) బిడ్డర్లు ఆస్తిపై ఛార్జీలు/రుణ భారాలు/చట్టబద్ధమైన బకాయిలకు సంబంధించి వివేకవంతమైన విచారణలు చేయాలి మరియు తమ బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తి యొక్క టైటిల్, పరిధి, నాణ్యత గురించి తెలుసుకుని సంతృప్తి చెందాలి. ఆన్‌లైన్ బిడ్‌ను సమర్పించిన తర్వాత ఛార్జీలు, ఆస్తిపై భారాలు మరియు ఏదైనా ఇతర విషయాలకు సంబంధించి ఎలాంటి క్లెయిమ్ చేయరాదు. 12) ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే విక్రయం యొక్క ఏదైనా నిబంధనలు మార్చడానికి లేదా ఎటువంటి కారణం తెలపకుండా విక్రయం యొక్క ఏదైనా లేదా అన్ని ఆఫర్లు/బిడ్లు ఆమోదించే లేదా తిరస్కరించే లేదా విక్రయం వాయిదా/రద్దు చేసే సంపూర్ణ అధికారమును అధీకృత అధికారి కలిగియున్నారు. 13) **"ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్"** కు తెలిసిన అత్యుత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు "ఆర్‌హెచ్‌డిఎఫ్‌సిఎల్" మినహాయించి అమ్మకానికి పెట్టిన ఆస్తులపై ఎటువంటి రుణాభారాలు లేవు. ఆసక్తిగల వ్యక్తులు/పార్టీలు తమ సొంత పరిజ్ఞానంతో ఆస్తులపై అంచనా వేసుకొని సంతృప్తి చెందవలెను. పైన తెలిపిన ఆస్తుల యొక్క యోగ్యత/దస్తావేజులకు సంబంధించి బ్యాంకు ఏ రూపంలో హామీ ఇవ్వజాలదు లేదా ఎటువంటి ప్రాతినిధ్యం వహించదు. **ఏదైనా ఇతర సమాచారం** కొరకు సంప్రదించునది: **18001039711/18602664111/ 18003099711, ఇ-మెయిల్: customerservice@rellgare.com**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 నిబంధన 6(2), 8(6) & 9(1) కింద 15 రోజుల చట్టబద్ధ నోటీసు

వేలానికి ముందుగా తాజా పెరిగిన వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులతోపాటు పైన ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని చెల్లించవలెనని ఇందుమూలంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు తెలపడమైనది. విఫలమైన పక్షంలో పైన తెలిపిన విధముగా తనఖాపెట్టబడిన ఆస్తి వేలం వేయబడును. మరియు ఇంకనూ ఏదైనా బకాయి మిగిలి ఉన్నట్లయితే వడ్డీ/వ్యయం తోపాటుగా వసూలు చేయబడును. వేలం కోసం నిర్ణయించిన తేదీలో వేలం విక్రయానికి బిడ్ అందని పక్షంలో, ఎవరైనా కాబోయే కొనుగోలుదారుకు పైన నిర్ణయించిన రిజర్వ్ ధరపై లేదా అంతకంటే ఎక్కువకు ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఈ ఆస్తిని విక్రయించడానికి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు స్వేచ్ఛ ఉంటుంది. తనఖాపెట్టిన ఆస్తిని స్వాధీనపర్చుకునే సమయం తయారుచేసిన పంచనామా/ఇన్వెంటరీ నివేదిక ప్రకారం తిరిగి స్వాధీనంచేసుకున్న ఆస్తిలో ఏవైనా **గృహోపకరణాలు/వ్యక్తిగత వస్తువులు** ఉన్నట్లయితే వాటనింటినీ ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు మార్చవలెనని/తొలగించవలెనని ఇందుమూలంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులకు పిలుపునివ్వడమైనది. ఈ నోటీసు తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు గృహోపకరణాలు/వ్యక్తిగత వస్తువులను బదిలీ చేయడంలో విఫలమైతే కంపెనీ వాటినిరుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల రిస్క్, బాధ్యతలు & ఖర్చుల వద్ద **'ఎక్కడ ఉన్నవి అలాగే', 'ఏముంటే అది' మరియు 'అక్కడ ఉన్నది ఏదైనా'** ప్రాతిపదికపై తీసివేయడానికి/షిఫ్ట్ చేయడానికి/పారవేయడానికి నిర్బంధించబడుతుంది. ఈ విషయంలో ఏ పార్టీ లేవనెత్తిన క్లెయిమ్‌కు కంపెనీ బాధ్యత వహించదు.

తేదీ : 07.11.2024,
ప్రదేశము : ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి,
ఎం/ఎస్. రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

గమనిక: సర్ఫేసీ చట్టం కింద డిమాండ్ నోటీసు జారీ చేసిన తర్వాత చెల్లించిన మొత్తం, పరిపూర్ణత/ సెటిల్‌మెంట్ సమయంలో చెల్లించాల్సిన బకాయిలను నిర్ధారించడం కోసం లెక్కించబడును

డాక్యుమెంట్లు పోయినవి

యన్.టి.ఆర్. జిల్లా, కంచికచర్ల మండలం, పరిటాల గ్రామ కాపురస్తులు శ్రీ కోగంటి పవన్‌కుమార్, తండ్రి శ్రీ కోగంటి అప్పారావు గారికి సంబంధించిన ఆర్.ఎస్.నెం.434/1బి, 600 చ.గ. కలిగిన కమర్షియల్ ఖాళీ స్థలము రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం:746/2014కు సంబంధించిన డాక్యుమెంట్స్ ది:01.05.2019 బ్యాంకునందు మైగ్రేషన్ జరుగుచుండగా పోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవ్వరికైనా దొరికిన యెడల ఈ క్రింది వారికి తెలియజేయ ప్రార్థన.

ఆథరైజ్డ్ ఆఫీసర్
భారతీయ స్టేట్ బ్యాంక్, పరిటాల బ్రాంచి,
కంచికచర్ల మండలం, యన్.టి.ఆర్. జిల్లా.

IN THE HON'BLE HIGH COURT OF JUDICATURE OF ANDHRA PRADESH AT AMARAVATI

MACMA No.1365/2014

Between:
National Insurance Company Ltd. - **Appellant**
And
Vookoti Lakshmamma @ Lakshmi & Others - **Respondents**
To
1. Vookoti Lakshmamma @ Lakshmi W/o. Krishna Rao
2. Vookoti Rama Tulasamma, W/o. Nageswara Rao Both 1 & 2 are R/o. Machilipatnam, C/o. Mr. Rama Krishna Rao, Advocate, Advocates Association, District Court, Machilipatnam
3. M/s. Kondapalli Transport Company Ltd, Rep by Mr. K. Satyanarayana Singh Nagar, Vijayawada.

The Hon'ble High Court of Judicature of Andhra Pradesh at Amaravati ordered on **9-8-2024 & 29-10-2024** a notice on you being the 1st, 3rd & 5th respondents in the **MACMA No. 1365/2014;** and posted the case to **26-11-2024** for your appearance.

Hence, please take this notice and appear either in person or through your advocate in the above MACMA; else the matter will be decided in your absence.

VEERABHADRA CHARY. V
Advocate, B.A., LL.M.,
H.No.1-432/A, Nearby Sri Ram Arcade Apts, UNDAVALLI (V) Tadepalli (M), Guntur Dist

సెలవుపై వెళ్ళిన మొవ్వ పీహెచ్‌సీ డాక్టర్



విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ పీ.హెచ్.సి.పరిధిలోని సచివాలయాల వైద్య ఆరోగ్య ఉద్యోగులు, పీహెచ్సీ వైద్య సిబ్బంది ద్వారా పలు ఆరోపణలు ఎదుర్కొన్న డాక్టర్ ఎం. వేదరాజ్ ఎట్టకేలకు సెలవులోకి వెళ్లారు. మంగళవారం రాత్రి సుదీర్ఘంగా బహిరంగ విచారణ నిర్వహించిన డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ జె గీతాబాయిఆదేశాలతో సెలవు పెట్టిన ఆ వైద్యాధికారి స్థానంలో నిడుమోలు పీహెచ్ సి వైజాగ్ డాక్టర్ కె విజయ్ కుమార్ ను మొవ్వఇన్చార్జి వైద్యాధికారిగా నియమించటంతో బుధవారం ఆయన విధులకు హాజరై ఓపి పరీక్షలు నిర్వహించారు

కొండాలమ్మ హుండీ ఆదాయం రూ.20,57,257

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వేమవరంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీలను బుధవారం ఉదయం మచిలీపట్నం దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారుల పర్యవేక్షణలో శ్రీ అమ్మవారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, గుడ్లవల్లేరు పోలీస్ మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో తెరిచి లెక్కించగా మొత్తం 43 రోజులకు గాను నోట్లు ద్వారా 19,22,105 రూపాయలు మరియు చిల్లర ద్వారా 1,35,152 రూపాయలు వెరసి మొత్తం రూ.20,57,257 రూపాయలు వచ్చియున్నదని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమములో గుడివాడ, మచిలీపట్నం, ఉయ్యూరు పరిసర ప్రాంతాల నుండి విచ్చేసిన సేవకులు, భక్తులు, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంకు సిబ్బంది, సేవా సమితి వారు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

రేపు గుడ్లవల్లేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ ప్రాంగణంలో ఉంటుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి. విజయ సారథి తెలిపారు. సమగ్ర నివేదికతో సమావేశానికి హాజరు కావాలని ఆయన సూచించారు.

పాస్‌పోర్టు పోయినది

మెడబలిమి భరత్ అను నా పేరుతో గల పాస్‌పోర్టు ను రెన్యువల్ చేయించుకొనుటకు ది.1-11-2024న గన్నవరం లోని ఇంటి నుండి జిరాక్స్ నిమిత్తం జిరాక్సు షాపునకు వెళ్ళి జిరాక్స్ తీయించుకొని వచ్చుచుండగా ఒరిజినల్ పాస్ పోర్టు (పాస్ పోర్టు నెం.G6791277). జిరాక్స్ కాపీ గల కవరు మార్గ మధ్యములో పడి పోయినది. చుట్టుప్రక్కల వెతికననూ దొరకలేదు. కావున సదరు కవరు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది సెల్ నెంబరును సంప్రదించగలరు.

సెల్: 9000467999

సప్తగిరి గ్రామీణ బ్యాంక్

(ప్రభుత్వ రంగ సంస్థ) (ఇండియన్ బ్యాంక్‌చే ప్రాయోజితం)

గొల్లపూడి బ్రాంచి, యన్‌టిఆర్ జిల్లా.

డిమాండ్ ప్రకటన

అనుబంధం - 1

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

ప్రదేశం: గొల్లపూడి
తేది: 23.09.2024

From
జిఎమ్‌వి ప్రసాద్
చీఫ్ మేనేజర్ & ఆథరైజ్డ్ ఆఫీసర్,
సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ప్రధాన కార్యాలయం, చిత్తూరు

To
1. శ్రీ సంగెపు వెంకటరామయ్య తండ్రి నరసింహారావు, డి.నెం.8-72, ఫ్లాట్ నెం.జియఫ్-3, ఉమాకిరణ్ రెసిడెన్సీ-1, గొల్లపూడి, విజయవాడ రూరల్ (రుణగ్రహీత)
2. శ్రీమతి సంగెపు నాగమణి, భర్త: వెంకటరామయ్య, డి.నెం.8-72, ఫ్లాట్ నెం.జియఫ్-3, ఉమాకిరణ్ రెసిడెన్సీ-1, గొల్లపూడి, విజయవాడ రూరల్ (హామీదారు)

సార్ / మేడమ్,

విషయము: సప్తగిరి గ్రామీణ బ్యాంక్, గొల్లపూడి బ్రాంచ్‌లో మీ రుణఖాతా/లు స్వగృహ లోన్ ప్రయారిటీ లోన్ - 50014638707-సంబంధించి

క్ర.సం. 1 మరియు 2 అయిన మీరు సదరు రుణానికి రుణగ్రహీత మరియు హామీదారు

క్ర.సం. 1 తనఖాదారు అయిన మీకు పొందిన రుణఖాతాకు సెక్యూరిటీగా ఆస్తులను ఆఫర్ చేశారు. మీ అభ్యర్ధన మేరకు బ్యాంకింగ్ వ్యాపార కార్యకలాపాలలో భాగంగా, దిగువ తెలిపిన సదుపాయాలు మంజూరు చేయబడినవి మరియు మీకు అందజేయబడినవి.

క్ర.సం.	సౌకర్య స్వభావం	పరిమితి (రూ.లక్షలలో)
1	స్వగృహ లోన్-ప్రయారిటీ	15.00 లక్షలు

సదరు సౌకర్యాల ప్రతిదాని కోసం దిగువ తెలిపిన డాక్యుమెంట్లు మీచే వ్రాసుకొనబడినవి

సౌకర్య స్వభావం	డాక్యుమెంట్ల స్వభావం
స్వగృహ లోన్-ప్రయారిటీ కోసం టర్మ్ లోన్	డిమాండ్ ప్రామిసరీ నోట్, అగ్రిమెంట్ ఆఫ్ గ్యారంటీ డి-57 హౌసింగ్ ఫైనాన్స్ కొరకు టర్మ్‌లోన్ అగ్రిమెంట్ డి-96, డి-7, డి-113, ఎఫ్164/164ఎ, మార్టిగేజ్ డీడ్, ఒరిజినల్ టైటిల్ డీడ్స్

అగ్రిమెంట్ ఆఫ్ గ్యారంటీ తేది:10-04-2017 వ్రాసుకోవడం ద్వారా శ్రీమతి సంగెపు నాగమణి చే పైన తెలిపిన సదరు రుణాల రీపేమెంట్ వ్యక్తిగతంగా హామీ ఇవ్వబడినది. సదరు రుణాల రీపేమెంట్ విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి, ఉమాకిరణ్ రెసిడెన్సీ-1 వద్ద ఆస్తి(ల) తనఖా / తాకట్టు ద్వారా హామీ కల్పించబడినవి, మరియు నెం.1 అయిన మీకు చెందిన దిగువ షెడ్యూల్‌లో ఇవ్వబడిన విధంగా.......... ఫిక్స్‌డ్ అస్సెట్స్ / స్టాక్స్ / చరాస్తులు.

రుణగ్రహీత / మీరు పైన తెలిపిన సౌకర్యాలకు సంబంధించి రుణభారాన్ని కాలానుగతంగా మీరు అకనాలెడ్జ్ చేశారు. అట్టి చివరి అకనాలెడ్జ్‌మెంట్ తేది:**13-10-2022** కలిగిన **30-09-2022** నాటికి **రూ.14,37,980.89** కోసం మా పేరున జారీ చేయబడింది.

వడ్డీతోపాటు సదరు మొత్తాలను చెల్లించాలని మిమ్మల్ని పలుమార్లు అభ్యర్ధనలు చేసినప్పటికి మీరందరు మరియు ప్రతి ఒక్కరు ఉమ్మడిగా మరియు విడివిడిగా మొత్తం బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. సదరు రుణ ఖాతా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన ఆస్థి వర్గీకరణలకు సంబంధించి మార్గనిర్దేశాలు / మార్గదర్శకాలకు అనుగుణంగా **05-08-2024** నుండి నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది.

22.09.2024 నాటికి మీరు చెల్లించవలసిన మొత్తం బకాయిలు **రూ.14,03,836/- (రూపాయలు పద్నాలుగు లక్షల మూడు వేల ఎనిమిది వందల ముప్పైఆరు మాత్రమే)** మరియు సదరు మొత్తం పై **23.09.2024** నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు ఒప్పందం వంతున తదుపరి వడ్డీ.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సదరు టర్మ్ రుణగ్రహీత అంటే బ్యాంక్‌చే మంజూరు చేయబడిన ఆర్థిక సహాయం పొందిన ఎవరేని వ్యక్తి బ్యాంక్‌చే మంజూరు చేయబడిన సదరు ఆర్థిక సహాయం కోసం హామీగా ఇవ్వబడిన ఏదేని గ్యారంటీ లేదా కల్పించిన ఏదేని తనఖా / చార్జ్ కల్పించిన ఎవరేని వ్యక్తి.

అందువలన, మీరందరూ మరియు ప్రతి ఒక్కరు **22-09-2024** నాటికి బకాయి మొత్తం అనగా **రూ.14,03,836/-** తో పాటు **23-09-2024** నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు వడ్డీని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజుల లోగా చెల్లించాలని ఇందుమూలముగా కోరబడుచున్నారు. లేనిచో మీకు ఏదేని తదుపరి నిర్దేశం లేకుండా మరియు సదరు చట్టం క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ హక్కులను వినియోగించుట బ్యాంకుకు తప్పనిసరి అవుతుంది. ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులల లోగా మీ పూర్తి బకాయిలను చెల్లించడంలో విఫలమైతే, దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సెక్యూర్డ్ ఆస్తులపై చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద బ్యాంకు, జప్తు చేసే హక్కులను వినియోగించుకుంటుంది.

ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులు దాటిన మీదట మరియు డిమాండ్ ప్రకటనను పాటించడంలో మీరు విఫలమైన మీదట, బ్యాంకు సదరు చట్టం క్రింద తమ హక్కులను వినియోగించుకొని స్వాధీనం చేసుకొనుటకు అవసరమైన చర్యలు తీసుకుంటుంది.

చట్టంలోని సెక్షన్ 13(13)లోని నిబంధనల ప్రకారం బ్యాంకు యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ ప్రకటన తేదీ తరువాత అమ్మకం, లీజు లేదా ఇతరత రూపంలో దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయరాదని గమనించవలెను.

మీ తరపున అదే విధంగా ఇతర కాంటిజెంట్ లయాబిలిటీస్ స్థాపించబడిన మరియు జారీచేయబడిన లెటర్స్ ఆఫ్ క్రెడిట్ మరియు బ్యాంకు గ్యారంటీస్, డిస్కౌంట్ చేయబడిన బకాయి బిల్లుల క్రింద ఏర్పాడే బకాయిలను తిరిగి చెల్లించుటకు మిమ్మల్ని కోరే హక్కు బ్యాంకు కలిగి ఉందని గమనించవలెను.

పైన తెలిపిన సదరు చట్టంలోని సెక్షన్ 13 క్రింద అధికారాలను వినియోగించుకుంటూ మరియు ఈప్రకటన జారీ చేయబడానికి బ్యాంకు యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు ఉన్నారు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడిన ఆస్థుల నిర్ధిష్ట వివరాలు **ఆస్తుల తనఖా - షెడ్యూలు**

జిల్లా	కృష్ణా జిల్లా, ఇప్పుడు ఎన్‌టిఆర్ జిల్లా
ఉప జిల్లా	
మండలం	విజయవాడ రూరల్
గ్రామం	గొల్లపూడి
ఆస్తి స్వభావం	డి.నం.8-72, ఉమాకిరణ్ రెసిడెన్సీ-1లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.జిఎఫ్-3, 606 చ.అ. ఫ్లింత్ ఏరియా, 120 చ.అ. కామన్ ఏరియా, 20 చ.అ. టూ వీలర్ పార్కింగ్ ఏరియా.
సర్వే నం. & డి.నం.	ఆర్ఎస్ నం.539/1, అసెస్‌మెంట్ నం.7137
సైట్ కొలతలు	**విస్తీర్ణం: 384.66 చ.గ.ల మొత్తంలో 25.00 చ.గజాల అవిభాజ్యవాటా (1వ ప్రతి, ఆర్ఎస్ నం. 539/1లోని 329.46 చ.గ.ల విస్తీర్ణం గల ఇంటి స్థలం & 2వ ప్రతి: ఆర్ఎస్ నం.539/1లోని 55.20 చ.గ.ల విస్తీర్ణం గల దారి స్థలం**
సరిహద్దులు **ఐటం నం.1, 1వ ప్రతి :**	ఆర్ఎస్ నం.539/1, 329.46 చ.గ.ల ఇంటి సైట్
తూర్పు :	వీరంకి గోవిందరావు మరియు పోగుల గురవయ్య ఆస్థి
దక్షిణం :	సింగమహంతి జగన్మోహనకృష్ణ కుమార్ ఆస్తి
పశ్చిమం:	కొంత విస్తీర్ణం ఐటం నం.2 ఆస్తి మరియు కొంత విస్తీర్ణం కామేపల్లి లక్ష్మయ్య, సాంబశివరావు మరియు వెంకట్రావు ఆస్తి
ఉత్తరం :	ఆలపాటి తిరుపతయ్య, ఆలపాటి పెద్ద శేషయ్య ఆస్తి, కొంత విస్తీర్ణం
2వ ప్రతి :	ఆర్ఎస్ నం.539/1, 55.20 చ.గ.ల దారి స్థలం
తూర్పు :	ఐటం నం.1 ఆస్థి
దక్షిణం :	పిల్లుట్ల రాఘవులు ఆస్థి
పశ్చిమం:	పంచాయితీ బజారు
ఉత్తరం :	కామేపల్లి రామారావు ఆస్తి
ఐటం నం.2 ఫ్లాట్ కొలతలు :	ఉమాకిరణ్ రెసిడెన్సీ-1లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నం.జిఎఫ్-3, 606 చ.అ. ఫ్లింత్ ఏరియా, 120 చ.అ. కామన్ ఏరియా, 20 చ.అ. టూ వీలర్ పార్కింగ్ ఏరియా
తూర్పు :	కారిడార్ మరియు మెట్లు
దక్షిణం :	పార్కింగ్
పశ్చిమం:	కామేపల్లి లక్ష్మయ్య, సాంబశివరావు మరియు వెంకట్రావు ఆస్తి
ఉత్తరం :	ఆలపాటి తిరుపతయ్య, ఆలపాటి పెదశేషయ్య ఆస్తి
తనఖాదారు పేరు	శ్రీ సంగెపు వెంకటరామయ్య

ప్రదేశం: గొల్లపూడి, **తేది:06-11-2024** **సం/- అధీకృత అధికారి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, సెల్: 8886644126**

సప్తగిరి గ్రామీణ బ్యాంక్

(ప్రభుత్వ రంగ సంస్థ) (ఇండియన్ బ్యాంక్‌చే ప్రాయోజితం)

గొల్లపూడి బ్రాంచి, యన్‌టిఆర్ జిల్లా.

డిమాండ్ ప్రకటన

అనుబంధం - 1

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

ప్రదేశం: గొల్లపూడి
తేది: 06.09.2024

From
జిఎమ్‌వి ప్రసాద్
చీఫ్ మేనేజర్ & ఆథరైజ్డ్ ఆఫీసర్,
సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ప్రధాన కార్యాలయం, చిత్తూరు

To
1. శ్రీమతి బొమ్మిశెట్టి నీరజ, భర్త: వెంకటసత్య నాగకిషోర్‌బాబు, 54-14/2-5బి, ఫ్లాట్ నెం.202, శ్రీమధు నివాస్, భారతినగర్, విజయవాడ అర్బన్, పిన్ కోడ్-520008 (రుణగ్రహీత)
2. శ్రీ బొమ్మిశెట్టి వెంకటసత్య నాగకిషోర్ బాబు, తండ్రి: జాలయ్య, 54-14/2-5బి, ఫ్లాట్ నెం.202, శ్రీమధు నివాస్, భారతినగర్, విజయవాడ అర్బన్, పిన్ కోడ్-520008 (హామీదారు)

సార్ / మేడమ్,

విషయము: సప్తగిరి గ్రామీణ బ్యాంక్, గొల్లపూడి బ్రాంచ్‌లో మీ రుణఖాతా/లు స్వగృహ లోన్ ప్రయారిటీ లోన్ - 50032296703-సంబంధించి

క్ర.సం. 1 మరియు 2 అయిన మీరు సదరు రుణానికి రుణగ్రహీత మరియు హామీదారు

క్ర.సం. 1 తనఖాదారు అయిన మీకు పొందిన రుణఖాతాకు సెక్యూరిటీగా ఆస్తులను ఆఫర్ చేశారు. మీ అభ్యర్ధన మేరకు బ్యాంకింగ్ వ్యాపార కార్యకలాపాలలో భాగంగా, దిగువ తెలిపిన సదుపాయాలు మంజూరు చేయబడినవి మరియు మీకు అందజేయబడినవి.

క్ర.సం.	సౌకర్య స్వభావం	పరిమితి (రూ.లక్షలలో)
1	స్వగృహ లోన్-ప్రయారిటీ	19.50

సదరు సౌకర్యాల ప్రతిదాని కోసం దిగువ తెలిపిన డాక్యుమెంట్లు మీచే వ్రాసుకొనబడినవి

సౌకర్య స్వభావం	డాక్యుమెంట్ల స్వభావం
స్వగృహ లోన్-ప్రయారిటీ కోసం టర్మ్ లోన్	డిమాండ్ ప్రామిసరీ నోట్, అగ్రిమెంట్ ఆఫ్ గ్యారంటీ డి-57 హౌసింగ్ ఫైనాన్స్ కొరకు టర్మ్‌లోన్ అగ్రిమెంట్-డి96, డి-7, డి-113, ఎఫ్164/164ఎ, మార్టిగేజ్ డీడ్, ఒరిజినల్ టైటిల్ డీడ్స్

అగ్రిమెంట్ ఆఫ్ గ్యారంటీ తేది:04-03-2020 వ్రాసుకోవడం ద్వారా శ్రీ బొమ్మిశెట్టి వెంకటసత్య నాగకిషోర్ బాబుచే పైన తెలిపిన సదరు రుణాల రీపేమెంట్ వ్యక్తిగతంగా హామీ ఇవ్వబడినది. సదరు రుణాల రీపేమెంట్ విజయవాడ, ఏపిహెచ్‌బి కాలనీ, భవానీపురం వద్ద ఆస్తి(ల) తనఖా / తాకట్టు ద్వారా హామీ కల్పించబడినవి, మరియు నెం.1 అయిన మీకు చెందిన దిగువ షెడ్యూల్‌లో ఇవ్వబడిన విధంగా.......... ఫిక్స్‌డ్ అస్సెట్స్ / స్టాక్స్ / చరాస్తులు.

రుణగ్రహీత / మీరు పైన తెలిపిన సౌకర్యాలకు సంబంధించి రుణభారాన్ని కాలానుగతంగా మీరు అకనాలెడ్జ్ చేశారు. అట్టి చివరి అకనాలెడ్జ్‌మెంట్ తేది:**15-02-2023** కలిగిన **15-02-2023** నాటికి **రూ.18,81,251/-** కోసం మా పేరున జారీ చేయబడింది.

వడ్డీతోపాటు సదరు మొత్తాలను చెల్లించాలని మిమ్మల్ని పలుమార్లు అభ్యర్ధనలు చేసినప్పటికి మీరందరు మరియు ప్రతి ఒక్కరు ఉమ్మడిగా మరియు విడివిడిగా మొత్తం బకాయిని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. సదరు రుణ ఖాతా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన ఆస్థి వర్గీకరణలకు సంబంధించి మార్గనిర్దేశాలు / మార్గదర్శకాలకు అనుగుణంగా **07-07-2024** నుండి నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది.

06.09.2024 నాటికి మీరు చెల్లించవలసిన మొత్తం బకాయిలు **రూ.18,54,735.20 (రూపాయలు పద్దెనిమిది లక్షల యాభై నాలుగు వేల ఏడు వందల ముప్పై ఐదు మరియు ఇరవై పైసలు మాత్రమే)** మరియు సదరు మొత్తం పై 06.09.2024 నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు ఒప్పందం వంతున తదుపరి వడ్డీ.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సదరు టర్మ్ రుణగ్రహీత అంటే బ్యాంక్‌చే మంజూరు చేయబడిన ఆర్థిక సహాయం పొందిన ఎవరేని వ్యక్తి బ్యాంక్‌చే మంజూరు చేయబడిన సదరు ఆర్థిక సహాయం కోసం హామీగా ఇవ్వబడిన ఏదేని గ్యారంటీ లేదా కల్పించిన ఏదేని తనఖా / చార్జ్ కల్పించిన ఎవరేని వ్యక్తి.

అందువలన, మీరందరూ మరియు ప్రతి ఒక్కరు **06-09-2024** నాటికి బకాయి మొత్తం అనగా **రూ.18,54,735.20** తో పాటు **06-09-2024** నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు వడ్డీని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజుల లోగా చెల్లించాలని ఇందుమూలముగా కోరబడుచున్నారు. లేనిచో మీకు ఏదేని తదుపరి నిర్దేశం లేకుండా మరియు సదరు చట్టం క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ హక్కులను వినియోగించుట బ్యాంకుకు తప్పనిసరి అవుతుంది. ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులల లోగా మీ పూర్తి బకాయిలను చెల్లించడంలో విఫలమైతే, దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సెక్యూర్డ్ ఆస్తులపై చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద బ్యాంకు, జప్తు చేసే హక్కులను వినియోగించుకుంటుంది.

ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజులు దాటిన మీదట మరియు డిమాండ్ ప్రకటనను పాటించడంలో మీరు విఫలమైన మీదట, బ్యాంకు సదరు చట్టం క్రింద తమ హక్కులను వినియోగించుకొని స్వాధీనం చేసుకొనుటకు అవసరమైన చర్యలు తీసుకుంటుంది.

చట్టంలోని సెక్షన్ 13(13)లోని నిబంధనల ప్రకారం బ్యాంకు యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ ప్రకటన తేదీ తరువాత అమ్మకం, లీజు లేదా ఇతరత రూపంలో దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సెక్యూర్డ్ ఆస్తులను బదిలీ చేయరాదని గమనించవలెను.

మీ తరపున అదే విధంగా ఇతర కాంటిజెంట్ లయాబిలిటీస్ స్థాపించబడిన మరియు జారీచేయబడిన లెటర్స్ ఆఫ్ క్రెడిట్ మరియు బ్యాంకు గ్యారంటీస్, డిస్కౌంట్ చేయబడిన బకాయి బిల్లుల క్రింద ఏర్పాడే బకాయిలను తిరిగి చెల్లించుటకు మిమ్మల్ని కోరే హక్కు బ్యాంకు కలిగి ఉందని గమనించవలెను.

పైన తెలిపిన సదరు చట్టంలోని సెక్షన్ 13 క్రింద అధికారాలను వినియోగించుకుంటూ మరియు ఈప్రకటన జారీ చేయబడానికి బ్యాంకు యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు ఉన్నారు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడిన ఆస్థుల నిర్ధిష్ట వివరాలు **ఆస్తుల తనఖా - షెడ్యూలు**

జిల్లా	కృష్ణా జిల్లా, ఇప్పుడు ఎన్‌టిఆర్ జిల్లా
ఉప జిల్లా	గాంధీనగర్, విజయవాడ
మండలం	విజయవాడ అర్బన్
గ్రామం	విజయవాడ, భవానీపురం
ఆస్తి స్వభావం	కృష్ణా జిల్లా, విజయవాడ, భవానిపురం, ఏపిహెచ్‌బి కాలనీ వద్ద గల డి.నెం.76-1-199/2 కలిగిన ఇంటి సైట్ + ఇల్లు (ఎమ్ఐజి బ్లాక్ నెం. 199)
సర్వే నం. & డి.నం.	ఆర్ఎస్ నం.52-2బి1, ఎల్‌పి నం.44/82, బ్లాక్ నం.199, అసెస్‌మెంట్ నం.82303, సమీప అసెస్‌మెంట్ నం. 1073035039
కొలతలు	విస్తీర్ణం: 51.22 చ.గజాల అవిభాజ్య వాటా & ఫ్లాట్ నం.2 (ఫ్లింత్ ఏరియా 534.33 చ.అ.)

సరిహద్దులు తూర్పు: ఎమ్ఐజి బ్లాక్ నం. 198 ఆస్తి & ఫ్లాట్ నం. 5, దక్షిణం: ఎమ్ఐజి బ్లాక్ నం. 194 ఆస్తి, పశ్చిమం: ఎమ్ఐజి బ్లాక్ నం. 199ఆస్తి & ఫ్లాట్ నం. 5, ఉత్తరం: దారి. **తనఖాదారు పేరు: శ్రీమతి బొమ్మిశెట్టి నీరజ**

ప్రదేశం: గొల్లపూడి, **తేది:06-11-2024** **సం/- అధీకృత అధికారి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, సెల్: 8886644126**

భూ పోరాట యోధుడు కాకర్ల గోపీచంద్

విశాలాంధ్ర-కూచిపూడి : భూ పోరాడ యోధుడు, దివి ఏరియా, సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి కాకర్ల గోపిచంద్ 12వ వర్ధంతి వేడుకలు బుధవారం ఆయన స్వగ్రామమైన మొవ్వ మండలం పెదముత్తేవిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ పాల్గొని పేద వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గోపీచంద్ సేవలను కొనియాడారు. గోపీచంద్ కుమారుడు కాకర్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కోసూరు వెంకట అప్పారావు, చేనేత కార్మిక సంఘ జిల్లా అధ్యక్షులు, పామర్రు నియోజకవర్గ ప్రత్యేక ఆహ్వానితులు కోదాటి నారాయణరావు, సీనియర్ కామ్రేడ్ నర్రా బాబురావు, పార్టీ నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సిద్ధా బత్తుల హేమ అర్జున, కొల్లూరు శ్రీధర్, మట్టా నారాయణ, మెహరాలి మేర్రాజు, బండ్ల సుబ్బారావు, సాంద్ర విజయరామరాజు, వ్యవసాయ కార్మిక సంఘ పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు బోరుకాటి నరసింహ రాజు, మొవ్వ మండల తెలుగుదేశం అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, విశ్రాంత హెచ్ఎం దోనేపూడి దయాకర్‌రావులు గోపీచంద్ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత పార్టీ పథకాన్ని సురేంద్రనాథ్ బెనర్జీ ఆవిష్కరించారు.

శాంతమ్మ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-తిరువూరు: భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ తూము కృష్ణయ్యకి తల్లి తూము శాంతమ్మ(95) బుధవారం పెద్దకర్మ కు హాజరైన ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనపూడి శంకర్ శాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పగుత్యాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దోనపూడి శంకర్ మాట్లాడుతూ కామ్రేడ్ శాంతమ్మ సీపీఐ పార్టీకి చేసిన సేవలు అపురూపమైనవి మరవలేనివి అని అన్నారు. ఆమె తన కుటుంబాన్ని కమ్యూనిస్టు ఉద్యమాల వైపు నడిపించి ప్రోత్సహిస్తూ తన కుమారులకు వెన్నంటే ఉండి తన కుటుంబంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా పిల్లలను కమ్యూనిస్టు ఉద్యమాలు వైపు నడిపించి ఎంతో అద్భుతమైన మాతృమూర్తిగా నిరూపించుకున్నారు. ఇలాంటి తల్లి కమ్యూనిస్టుల ప్రోత్సహిస్తూ ఉంటే ప్రపంచాన్ని జయించవచ్చని ఈ సందర్భంగా కొనియాడారు. ఎన్ని ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లిన తిరిగి ఇంటికి రాగానే వారు చూపించే ప్రేమకు దాసోహం ఉద్యమాలు చేసేటప్పుడు తగిలిన దెబ్బలు, దురాంకారులు కొట్టిన దెబ్బలు, దోచుకు తినే వారి మాటలు, ఎన్ని కష్టాలకి మమ్మల్ని కష్టపెట్టిన ఇంటికి వచ్చిన వెంటనే తల్లి ప్రేమతో మనోధైర్యాన్ని కల్పించి ఉద్యమాల్లో మీరు ఉండండి కుటుంబాన్ని నేను చూసుకుంటా అని భరోసా ఇచ్చే తల్లులకు వందనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దళిత హక్కు సంఘాల రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి బుట్టి రాయప్ప, సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు పసుపులేటి వెంకయ్య, తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా, వ్యవసాయక కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, తిరువూరు మండల కార్యదర్శి నృసింహద్రి వనమాలి, విసన్నపేట మండల కార్యదర్శి యం త్యాగరాజు, గంపలగూడెం మండల కార్యదర్శి ఉన్నాం సాంబశివరావు, సీపీఐ ఏ కొండూరు నాయకులు ముచ్చింతల వెంకటేశ్వరరావు, ఏ కొండూరు వ్యవసాయక కార్మిక సంఘ నాయకులు కొలిపోగు వెంకట్రావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతుల్లో నాణ్యత ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా రహదారుల మరమ్మత్తు, అబివృద్ధి పనులకు సంబందించి నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ ఆదేశించారు. జిల్లా పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పల్లె పండుగ ఎంజిఎన్ఆర్ఈజీఎస్ 2024 25 సిమెంట్ రోడ్లు నాణ్యత ప్రమాణాలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గుంతలు లేని రహదారులను తీర్చిదిద్దే లక్ష్యం తో ప్రభుత్వం గ్రామాల్లో అన్ని రహదారులను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. రహదారుల నాణ్యతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నాణ్యత గల పనులను ఎగ్జిక్యూటివ్ చేయాలని, రహదారుల మరమ్మత్తులు, అభివృద్ధి పనులకు సంబందించిన మెటీరియల్ నాణ్యతతో పాటు రహదారులు ఎక్కువకాలం మన్నేలా పనులు చేపట్టాలన్నారు. గుత్తేదారులు తీసుకొచ్చే మెటీరియల్ నాణ్యతను పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. పంచాయితీరాజ్ ఎస్ఈ రమణారావు, డ్వామా పిడి ఎన్.వి. శివప్రసాద్, పిఆర్ ఈఈ సుధాకర్ గౌడ్, పంచాయితీరాజ్ డిఈలు, ఏఈలు, ఉపాదిహామీ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

యలమర్రు గ్రామసభలో 76 అర్జీలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్రంలో గతంలో చేసిన రీ సర్వేపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నా ఎడల వాటిని సరిదిద్దుకోవటానికి మండలంలోని ప్రతి గ్రామంలో రెవిన్యూ రీ సర్వే సభలు ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ వై రంగారావు బుధవారం తెలిపారు. మండలంలోని యలమర్రు సచివాలయం ఆవరణలో జరిగిన సభకు గ్రామస్తులు పాల్గొని 76 అర్జీలను తహసిల్దార్ కు అందించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే మండల డిప్యూటీ తాసిల్దార్ సుందర్రావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రంగారావు మాట్లాడుతూ కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఓటు నమోదు చేయించుకునేందుకు ఈనెల 6వ తేది బుధవారం ముగింపుతో మండలం మొత్తం మీద 590 మంది ఓటర్లు నమోదు చేయించుకున్నారని తహసిల్దారు వివరించారు.

రాజకీయాలకతీతంగా అభివృద్ధి

విశాలాంధ్ర-కూచిపూడి : సమిష్టి కృషితో గ్రామాలను అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుకొందామని ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా పేర్కొన్నారు. మొవ్వలో బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అవసరమైన భౌతిక మౌలిక వనరుల సమస్యలను సత్వరమే పరిష్కారం చేసుకోవాలన్నారు. అయ్యంకి నుంచి మొవ్వ శిథిలమైన ఆర్అండ్‌బి రోడ్డును రూ.కోటితో అభివృద్ధి చేస్తున్నామని, ఎన్ఆర్ఈజీఎస్‌తో 85 పనులు, 4 కోట్ల 25 లక్షలతో పల్లె పండుగ ద్వారా ప్రారంభించామని ఆ రహదారులను సత్వరమే పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎంపీపీ కొండేటి ఇందిర అధ్యక్షతన జరిగిన ఈ సభలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులుఅప్పికట్ల ఇమ్మానియేల్, ఎండిఓ జే విమాదేవిలతోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెల్ఫ్ అసెస్మెంట్-2 పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 8వ తేదీ వరకు జరిగే సెల్ఫ్ అసెస్మెంట్(ఎస్. ఏ-2) మోడల్ పేపర్-2 పరీక్షలను. 5,190 మంది విద్యార్థులు రాస్తున్నారని మొవ్వ ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి తెలిపారు. ఒకటి నుంచి పదవ తరగతి వరకు జరిగే ఈ పరీక్షలు మండలంలోని 58 మండల, జిల్లా పరిషత్ ఎయిడెడ్ యాజమాన్యాలలోని పాఠశాలల్లో, 12 ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం ప్రారంభమైనాయని ఆమె వివరించారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

విశాలాంధ్ర-మోపిదేవి : అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ అండగా నిలిచింది మండల పరిధిలోని పెదకళ్లేపల్లి గ్రామానికి చెందిన గంధం చలపతిరావు, కోళ్ల నాగేశ్వరమ్మ లకు చెందిన పూరి ఇల్లు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని దగ్ధం అయ్యి కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ వారిచే సమకూర్చబడిన వంట పాత్రలు, నిత్యవసర సరుకులు, కూరగాయలు, బియ్యం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు అందజేశారు. బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు, మోపిదేవి సబ్ బ్రాంచ్ సభ్యులు, గ్రామ సర్పంచ్ అరజా సంధ్యారాణి, ఎంపిటిసి సభ్యురాలు ఆశాదేవి లతో కలిసి బాధ్యత కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులు అందించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ కృష్ణాజిల్లా సెక్రటరీ భవిరి శంకర్‌నాథ్, ట్రెజరీ కొండపల్లి రామ్ బాలాజీ, డిజాస్టర్ మేనేజ్మెంట్ కన్వీనర్ కొండపల్లి కృష్ణతేజ, డిస్టిక్ కోఆర్డినేటర్ హరికృష్ణ, తదితరులు ఉన్నారు.

కృష్ణా జిల్లాలో 26 సీజనల్ హాస్టల్స్ మంజూరు

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లాలోని 25 మండలాలలో వలసవెళ్లిన తల్లిదండ్రుల పిల్లల కోసం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 26 సీజనల్ హాస్టల్స్ మంజూరైనట్లు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె రాములు నాయక్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్ష అమరావతి (విజయవాడ) రాష్ట్ర పథక సంచాలకులు ఆదేశాలను అనుసరించి వీటిని నిర్వహించడానికి అనుబంధ సంస్థలైన ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, స్వయం సహాయక సంఘాలు, రిజిస్టర్ చేయబడినస్వచ్ఛంద సంస్థలు నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులు ఈనెల 8లోగా సమగ్రశిక్ష కార్యాలయానికి అందజేయాలని, వివరాలకు 8106653305 ద్వారా సమాచారం పొందవచ్చునని పేర్కొన్నారు.

సమస్యలపై సత్వరమే స్పందించాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట : అధికారులు, ప్రభుత్వ సిబ్బంది ప్రజల నుంచి వచ్చే సమస్యలపై సత్వరం స్పందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి అధ్యక్షతన బుధవారం జరగ్గా, ఎమ్మెల్యే కొలికపూడి పాల్గొని ప్రసంగించారు. వివిధ గ్రామాల నుంచి హాజరైన సర్పంచులను ఆయా గ్రామ సమస్యలు ప్రస్తావించాలని, వీటికి అధికారులు వివరణ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రి రహదారి విస్తరణ, విద్యుత్‌శాఖ అధికారుల ద్వారా ఎదురవుతున్న ఇబ్బందులను విస్సన్నపేట సర్పంచి సాధుపాటి నాగమల్లేశ్వరి ప్రస్తావించగా, ధ్వంసమైన పలు బీటీ రహదారులను వెంటనే అభివృద్ధి చేయాలని వేమిరెడ్డిపల్లి, తెల్లదేవరపల్లి, తాతకుంట్ల సర్పంచులు, సభ్యులు రాయల నాగరాణి, పంతంగి విజయకుమారి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, మేడా తిరుపతిరావు కోరారు. విస్సన్నపేట అంబేద్కర్ సెంటర్‌లో కూల్చిన డివైడర్ విషయం, ఎస్సీవాడ అంతర్గత రహదారులు, విద్యుత్ సమస్యలపై ఆప్రాంత సభ్యుడు గద్దల మల్లయ్య ప్రస్తావించారు. విస్సన్నపేట పంచాయతీలో ప్రధాన రహదారుల మురుగుకాలువలపై ఆక్రమణలను తొలగించనున్నట్లు ప్రకటించారు. విస్సన్నపేట ఎస్సీవాడకు జగజ్జీవన్‌రాంనగర్‌గా పేరు ఏర్పాటు చేయాలని, వివిధ గ్రామాల్లో నెలకొన్న స్మశానవాటికల ఏర్పాటు సమస్యపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ సిహెచ్. చిన్నరాట్నాలు, పలుశాఖల అధికారులు, సభ్యులు పాల్గొన్నారు. మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం కాస్తా బహిరంగసభగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. సభ ఆరంభ సమయానికి పెద్దసంఖ్యలో వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యే సొంత మనుషులుగా చెప్పుకునే ఇతర మండలాలకు చెందినవారు సమావేశంలోకి చొచ్చుకొచ్చారు. సమావేశ కార్యాలయం ఆయా వర్గాల జనంతో కిక్కిరిసిపోయింది. సభా మర్యాదకు విరుద్ధంగా సమస్యలు ప్రస్తావించటం, అధికారులపై ఫిర్యాదులు చేయటం, ఎమ్మెల్యే కొలికపూడి సైతం వీరికి సమాధానాలు చెబుతూ, అధికారులను వివరణ కోరటంతో సభా సమయం వృధాకు అవకాశమేర్పడిందని విమర్శలు వెల్లువెత్తాయి. సమావేశం అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటంలో నరేగా ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం, విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలకు విజ్ఞాన్స్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన ఆరుగురు విద్యార్థులు జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగ భూషన్ బుధవారం తెలిపారు. వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ ఏపీలోని గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన 4వ ఏపీ సీనియర్ క్యోరుగి తైక్వాండో చాంపియన్ షిప్-2024లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన విద్యార్థులు 5 బంగారు పతకాలు, 6 రజత పతకాలు, 4 కాంస్య పతకాలు సాధించారని వెల్లడించారు. బంగారు పతకాలు సాధించిన బీహెచ్ సామ్యూల్ చార్లీ(రోబోటిక్స్ అండ్ ఆటోమెషిన్-మొదటి సంవత్సరం), డి.హర్షిత్ (సీఎస్ఈ-రెండో సంవత్సరం), ఏ.భవిష్య (ఈసీఈ-మొదటి సంవత్సరం), విద్యార్థులు నవంబర్ నెల చివరి వారంలో అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యారని తెలియజేసారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాటు పతకాలు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవ రాయలు, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు అభినందించారు.

అరసం జాతీయనేతకు అభినందనలు

విశాలాంధ్ర-తెనాలి : అభ్యుదయ రచయితల సంఘం జాతీయ నాయకుడు రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణకు జనవరిలో అజో విభో కందాళం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారం అందజేయు సందర్భంగా తెనాలిలోని సాహిత్య సంస్థలు, కళాకారులు, అభిమానులు బుధవారం వేర్వేరు ప్రకటనల్లో హర్షాన్ని వ్యక్తం చేశారు. పెనుగొండ రాష్ట్రంలో అరసం అభివృద్ధికి నిరంతర కృషి చేశారని అనేక రచనలు చేసి ప్రజా చైతన్యం కోసం పాటుపడ్డారని పేర్కొన్నారు. ఆయన 90 పైగా సాహిత్య పుస్తకాల సంకలన కర్తగా సంపాదకునిగా ఘనసీయమైన కృషి చేశారన్నారు. అజో విభో కందాళం ఫౌండేషన్ సత్కరించడం సముచితంగా ఉందని తెలిపారు. ఈయన గతంలో ఎన్నో సాహితీ పురస్కారాలు పొందారని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారం, సుంకర సత్యనారాయణ, బొల్లిముంత శివరామకృష్ణ, కవి సంధ్య, గుత్తికొండ సుబ్బారావు సాహిత్య పురస్కారాలతో పాటు ఎన్నో సన్మానాలు సత్కారాలను పొందారని తెలిపారు. అరసం నాయకులు చెరుకుమల్లి సింగారావు, కనపర్తి బెనహర్, ఎస్టీయూ నాయకులు రామచంద్రయ్య, సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నాయకులు బొల్లిముంత కృష్ణ, నీలాంబ్రం, ఇస్మాఫ్ నాయకులు బెజ్జంకి నాగమణి, శ్రీదేవి, పద్మజాప్రభాకర్, విజయలక్ష్మి, విజయదుర్గ తదితరులు హర్షాన్ని వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం: గుంటూరు రేంజ్ ఐజీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రజల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించి, వారికి న్యాయం చేస్తానని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి అన్నారు. గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారాల వ్యవస్థ కార్యక్రమంలో ఐజీ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు రేంజ్ పరిధిలోని అన్ని జిల్లాల్లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కారాల వ్యవస్థలో పోలీస్ అధికారులు తప్పకుండా పాల్గొని, తమ వద్దకు వచ్చిన ప్రజల సమస్యను విని వారికి చట్ట పరిధిలో తగిన న్యాయం చేయాలని ఆదేశించారు.

నేత్ర వైద్య శిబిరాను జయప్రదం చేయండి

– సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో సీపీఐ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసు పత్రి వారి ద్వారా స్థానిక కమ్యూనిస్టు బొమ్మల సెంటర్ చాకలిగుంటలో ఈ నెల 7వ తేదిన ఉదయం 11 గంట లకు ఉచిత కంటి వైద్య శిబిరం(శుక్లాల ఆపరేషన్లు) నిర్వహించనున్నట్లు సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి తెలిపారు. ప్రజలు ఈ శిబిరాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గుంటూరు మల్లయ్య లింగం భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నగర కమిటీ సభ్యులు రావుల అంజిబాబు, చినబోతుల విజయ కుమార్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. గుంటూరు నగరంలో గత రెండు, మూడు సంవత్సరాలుగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా సుమారు 2500 మందికి ఉచితంగా కంటి వైద్యం (శుక్లాముల ఆపరేషన్లు) చేయించినట్లు తెలిపారు. అలాగే గుంటూరు నగరంలోని శారదాకాలనీ, చాకలిగుంట, సీపీఐ కాలనీ, చంద్ర రాజేశ్వరరావు నగర్, ప్రగతి నగర్, పాత గుంటూరు తదితర ప్రాంతాల్లో ఇప్పటికే అనేకసార్లు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. నగరంలోని పార్టీ అన్ని శాఖలలో కంటి వైద్య శిబిరాలతో పాటు జనరల్ వైద్యనిపుణులతో మెడికల్ క్యాంపులు నిర్వహించడానికి కృషి చేస్తామన్నారు. కంటి చూపు తగ్గిన వారు వైద్య పరీక్షలు చేయిం చుకుని అవసరమైన వారికి ఆ రోజే శంకర్ కంటి ఆసుపత్రికి వారి బస్సులో తీసుకెళ్లడం జరుగుతుంద న్నారు. ప్రయాణ ఖర్చులు అవసర మైన తిండి ఏర్పాటు వారు చేస్తారన్నారు.

వర్గీకరణతోనే దళితుల ఐక్యత సాధ్యం

– మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దళితుల ఐక్యత వర్గీకరణతోనే సాధ్యమని మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియనును వేగవంతం చేస్తానని హామీ ఇచ్చా రన్నారు. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరిం చాల ని కోరారు. మహిళలపై జరుగుతున్న దారుణాల పట్ల రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆవేశం ధర్మాగ్రహమని తెలిపారు. మంగళవారం అరండల్‌పేటలోని తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హోంమంత్రి అనితను కించపర్చాలనే ఉద్దేశం పవన్ కళ్యాణ్‌కు లేదన్నారు. సరస్వతి భూములను ప్రభుత్వం త్వరితగతిన స్వాధీనం చేసుకోవాలని, మాజీ ముఖ్యమంత్రి జగన్ 2004 తర్వాత తనకు వచ్చిన ఆస్తులను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. తాను మంచి వ్యాపార దక్షుడి నని చెప్పుకుంటున్న జగన్ ఇప్పుడు వ్యాపారాలను ప్రారం భించి లాభాలు గడించాలని సవాల్ విసిరారు. జగన్ వద్ద అన్న నల్ల డబ్బంతా ప్రభుత్వ ఆశ్రిత పెట్టుబడులేనని విమర్శి ంచారు. కూటమి ప్రభుత్వం ఏర్పాడటానికి మాదిగలు ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు దర్శనపు శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్ పాల్గొన్నారు.

నేడు అన్ని ప్రాథమిక, పట్టణ, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లలో ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా నేడు ఉదయం 10 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంతో పాటు అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ల నందు ర్యాలీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తోనే సాధ్యమన్నారు. ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి రక్ష అని అన్నారు. ఈ ర్యాలీ నందు ప్రోగ్రామ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

ఏఎన్‌యూ దూరవిద్య ఎంబీఏ, ఎంసీఏ ఉమ్మడి ప్రవేశ పరీక్షా షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విద్యాలయం దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్(ఎంసీఏ) కోర్సులలో ప్రవేశ పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు ప్రవేశ పరీక్ష వివరాలను వివరించారు. ఈ నెల 9వ తేదీ రెండో శనివారం రాష్ట్రవ్యాప్తంగా 7 పరీక్ష కేంద్రాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. గురు వారం వరకు అపరాధ రుసుము లేకుండా ప్రవేశ పరీక్ష ఫీజు రూ.500 చెల్లించవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేయని అభ్యర్థులు నేరుగా టెన్త్ క్లాస్, డిగ్రీ ప్రొవిజినల్, మార్కుల జాబితా అభ్యర్థి ఫోటోతోపాటు రూ.1500 తత్కాల్ ఫీజు చెల్లించి, పరీక్ష జరిగే 9వ తేదీన నేరుగా హాజరు కావచ్చని అన్నారు. సంబంధిత ప్రవేశ పరీక్ష ఫలితాలను ఈ నెల 10వ తేదీన సాయం త్రం విడుదల చేస్తామని చెప్పారు. సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆచార్యనాగార్జునయూనివర్సిటీ (గుంటూరు), ఆదిత్య డిగ్రీ కాలేజ్ (కాకినాడ), ఎంఎస్ఆర్ఎస్ సిద్దార్థ డిగ్రీ కాలేజ్ (విశాఖపట్నం), గీతం డిగ్రీ కాలేజ్ (ఒంగోలు), గేట్ డిగ్రీ కాలేజ్(తిరుపతి), శ్రీ విజయ దుర్గ డిగ్రీ కాలేజ్ (కర్నూలు), శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ (అనంతపూర్) మొత్తం ఏడు పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఏపీ ఐసెట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు నేరుగా ఈ కోర్సుల్లో అడ్మిషన్లను పొందవచ్చు. ప్రత్యేకంగా ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీస విద్యార్హతలు కలిగి ఉండాలి. రెండేళ్ల వ్యవధి ఎంబీఏ జనరల్ కోర్సులకు ఏదైనా సబ్జెక్టుల్లో డిగ్రీ కలిగి ఉండాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డిగ్రీలో 45 శాతం, మిగిలిన వారికి 50 శాతం ఉత్తీర్ణత శాతం కలిగి ఉండాలని సూచించారు. ఎంసీఏ కోర్సులకు డిగ్రీలో తప్పనిసరిగా మ్యాథ్స్ చదివి ఉండాలి. దూర విద్యలో మ్యాథ్స్ డిగ్రీ చదివిన వారిని కూడా అర్హులుగా గుర్తిస్తారు. డిగ్రీలో మ్యాథ్స్ చదవని విద్యార్థులు ఇంటర్‌లోనైనా మ్యాథ్స్ సబ్జెక్టును చదివి ఉండాలని వెల్లడించారు. ఉమ్మడి ప్రవేశపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వర్సిటీ వెబ్‌సైట్ www.anucde. info. నుంచి హాల్ టికెట్లను, ర్యాంక్ కార్డులు పొందవచ్చన్నారు. మరిన్ని వివరాలను ఆచార్య నాగార్జున యూని వర్సిటీ దూర విద్య కేంద్రం www.anucde.info. అధికారిక వెబ్‌సైట్ నుంచి, ఫోన్ నంబర్స్98484 77441, 0863-2346 323 సంప్రదించవచ్చని డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

అనిల్‌కు 14 రోజులు రిమాండ్

విశాలాంధ్ర-మంగళగిరి : ఎన్నికల సమయంలో వైసీపీ నేత బోరుగడ్డ అనిల్‌పై నమోదైన రెండు కేసులలో మంగళగిరి న్యాయస్థాన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. తుళ్లూరు పోలీసులు బుధవారం బోరుగడ్డ అనిల్‌ను మంగళగిరి న్యాయస్థానానికి హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. ఎన్నికల సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఏఎస్ఐపై దాడి చేయడమే కాకుండా ఓ దాబాలో పనిచేస్తున్న బీహార్‌కు సంబంధించిన వ్యక్తులపై దాడి చేసిన కేసులలో బోరుగడ్డ అనిల్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన విషయం విధితమే.

న్యాయవాది రవికుమార్ ఆకస్మిక మృతి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలో గత 17 సంవత్సరాల నుంచి న్యాయవాదిగా సత్తెనపల్లి కోర్టులో ప్రాక్టీసు చేస్తున్న పోతల రవి కుమార్ (48) బుధవారం ఉదయం గుండెపోటుతో నరసరావుపేటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. పోతల రవికుమార్‌కు భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. పోతల రవికుమార్ ఆకస్మిక మృతి పై ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సత్తెనపల్లి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, నరిశేటి వేణుగోపాల్ సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కూలిన గోడ నిర్మాణం చేపట్టండి సారూ...!

విశాలాంధ్ర-మంగళగిరి : నవులూరు పాత రైల్వే గేటు వద్ద ఉన్న మంగళగిరి ప్రాంతీయ పశు వైద్యశాల ప్రహరీ గోడ కూలిపోయి హాస్పిటల్‌కు రక్షణ లేకుండా పోయిందని స్థానికులు, రైతులు అంటున్నారు. గత ఏడాది గాలితో కూడిన భారీ వర్షాలకు పశు వైద్యశాలలోని చెట్టు విరిగి గోడపై పడటంతో ప్రహరీ గోడ కొంత భాగం కూలి పోయింది. పశు వైద్యశాలకు సుమారు 40 నుంచి 50 మంది వరకు స్థానికులు, రైతులు తమ గేదెలు, గొర్రెలు, మేకలు, కోళ్లు, కుక్కలు తదితర జంతువులను తీసుకొని వచ్చి వైద్య సేవలను పొందుతారు. ఏడాది నుంచి కూలిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం జరగకపోవడంతో పశు వైద్యశా లలోకి ఇతర జంతువులు ప్రవేశిస్తూ రక్షణ లేకుండా పోయిందని, దాతలు గాని సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి పట్టణంలో పాత రత్నాటాకీస్ ఎదురుగా ఉన్న రోడ్డు నుంచి శివాజి సెంటర్ వరకు రోడ్డు ఎక్స్టెన్షన్ పనులకు బుధ వారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న పర్యవేక్షణలో ఎక్స్టెన్షన్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ రాధిక, కమిషనర్ శేషన్నలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ఎక్స్టెన్షన్ పనులకు రూ.20.5 లక్షలు కేటాయించింద న్నారు. ఆ క్రమంలో రోడ్డును తీర్చి దిద్దేందుకు ఉపక్రమించామ న్నారు. తెనాలి పట్టణాన్ని సుందర నందనంగా విశాలాంగ ఉంచేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, ఇంజనీర్ ఆకుల శ్రీనివాసరావు, సూరిబాబు, సిటీ ప్లానర్ శ్రీమన్నారాయణ, టౌన్ ప్లానర్ సాంబశివరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించిన తర్వాతే ఆక్రమణలు తొలగించాలి : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: శారదా కాలనీలో కాలువల మీద ఇళ్ళు నిర్మించుకొని నివసిస్తున్న కుటుంబాల వారికి జగనన్న కాలనీలో వారికి కేటాయించిన స్థలాల్లో మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతే ఆక్రమణలు తొలగించాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక శారద కాలనీ 1వ లైన్‌లో ఎమ్మెల్యే మాధవి పర్యటించారు. శారద కాలనీలో సుమారు 120 కుటుంబాలు కాలువల మీద ఇళ్ళు నిర్మించుకొని నివసిస్తున్నామని, వీటిని తొలగించమని మున్సిపల్ అధికారులు తమను ఇబ్బంది పెడుతున్నారని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిరాగా, క్షేత్ర స్థాయిలో వీటిని పరిశీలించిన ఎమ్మెల్యే, అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద ముప్పు నుంచి ఈ ప్రాంత వాసులు బయట పడాలంటే డ్రెయిన్ ఆక్రమణలు తొలగించాల్సిందేనని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్దిరాల మ్యాని, సుధీర్, వేణు,నంది సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

డంబర్ బిన్‌ల కొనుగోలుకు ఆర్థిక సాయం : టీడీపీ నాయకురాలు నంది సరస్వతి డంబర్ బిన్ల కొనుగోలుకు రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే మాధవికి అందజేశారు. కొనుగోలు చేసిన డంబర్ బిన్స్ వేలాంగిణి నగర్, భరత్ పేట, శారద కాలనిలలో ఏర్పాటు చేశారు.

మిగతా సిమెంట్ పరిశ్రమల మాటేమిటి...!!

విశాలాంధ్ర-దాచేపల్లి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురజాల నియోజకవర్గంలోని మాచవరం మండలంలో సరస్వతీ పరిశ్రమ కొనుగోలు చేసిన భూములను పరిశీలించిన నేపథ్యంలో పల్నాడు ప్రాంతానికి చెందిన సీపీఎం నాయకుడు ఆంజనేయ రాజు బుధవారం ఒక ప్రకటనలో స్పందించారు. దేశంలోని పలు సిమెంటు పరిశ్రమల యాజమాన్యాలు పల్నాడులోని దాచేపల్లి తదితర ప్రాంతాల్లో వేల ఎకరాల భూములు కొనుగోలు చేసి నిర్మించకుండా వదిలేసిన మాట్లాడకపోతే డైవర్షన్ పొలిటిక్స్ అనుకోవాలా అని ఆయన ప్రశ్నించారు. రైతులు, నిరుద్యోగులకు ఏ మేరకు ఉపయోగపడని పరిశ్రమల యాజమాన్యాల నుంచి భూములను స్వాధీనం చేసుకుని తిరిగి రైతులకు అప్పగించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

ఎఫ్ఎల్ఎన్, స్కూల్ లీడర్‌షిప్ ట్రైనింగ్‌ను రద్దు చేయాలి

– ఏఐఎస్‌టీఎఫ్ సీహెచ్ జోసఫ్ సుధీర్ బాబు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎఫ్ఎల్ఎన్, స్కూల్ లీడర్‌షిప్ ట్రైనింగ్‌ను రద్దు చేయాలని ఏఐఎస్‌టీఎఫ్ ఆర్థిక కార్యదర్శి సీహెచ్ జోసఫ్ సుధీర్ బాబు డిమాండ్ చేశారు. గుంటూరు ఎస్టీయూ భవన్‌లో బుధవారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యా సంవత్సరం మధ్యలో శిక్షణ ఇవ్వడం వలన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నామినల్ రోల్స్ నిర్వహణ భారంగా మారిందని, అదేవిధంగా అపార్ ఐడి జనరేషన్‌లో చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తద్వారా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతూ అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. సరైన సౌకర్యాలు లేని కేంద్రాలలో శిక్షణ ఇవ్వడం వలన అక్కడికి చేరుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఎస్టీయు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బీపీ, గుండె సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారు 50 సంవత్సరాలకు పైబడిన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడం వలన వాళ్ళు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్నారు. చిన్నపిల్లలు ఉన్న తల్లులు అదేవిధంగా శారీరక వైకల్యం ఉన్న ఉపాధ్యాయులు ఈ ట్రైనింగ్ కార్యక్రమానికి హాజరవ్వటానికి చాలా ఇబ్బందులుపడుతున్నారు. వేసవి సెలవులలో మాత్రమే వృత్యంతర శిక్షణ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా అపార్‌లోని ఐడి జనరేషన్ లో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అవన్నీ ఆధార్ కేంద్రాల తోనూ తహశీల్దార్ కార్యాలయాలతోనూ సంబంధం కలిగి ఉండటం చేత ఆ ఇబ్బందులు పరిష్కారం అవ్వటానికి సమయం పడుతున్నదని, కొంత సమయం ఇచ్చి ఆ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకో వాలని కోరారు. ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఆరు నెలలు అవుతున్నప్పటికీ ఇంకా డీఏ, ఐఆర్, పీఆర్సీ ప్రకటించకపోవడం శోచనీయం అన్నారు. తక్షణమే అందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసుమల్ల ప్రసాద రావు, కౌన్సిలర్ కమతం శ్రీనివాస రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వై.శ్యాంబాబు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లుల ఆమోదంతో ప్రజలకు న్యాయం: ఎమ్మెల్యే జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధికి సంబంధించి పెండింగ్ బిల్లులు విడుదలకు పచ్చ జెండాతో ఎంతోమందికి న్యాయం జరగబోతోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కీలకమైన ఆ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర మంత్రివర్గానికి, ముఖ్యమంత్రి చంద్ర బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 2014-15 నుంచి 2018-19 మధ్య పనులు చేసి, బిల్లులు రాక ఇంతకాలం ఎన్నో అవస్థలు పడుతున్న కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లకి ఇది ఊపిరి నిలిపే శుభ వార్తగా పేర్కొన్నారాయన. బుధ వారం జరిగిన రాష్ట్ర మంత్రి వర్గంలో ఈ మేరకు నీరు చెట్టు పనుల బకా యిల చెల్లింపులు చేయాలన్న సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఎమ్మెల్యే జీవీ ఎంతో మంది అప్పులు తెచ్చి మరీ పనులు చేసినా జగన్ ప్రభుత్వ కక్ష సాధింపుల కారణంగానే బిల్లులు నిలిపి వేయడంతో ఆత్మహత్యలు చేసుకున్న ఉదంతాలు కూడా చూడాల్సిన వచ్చిం దని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో జగన్ ప్రభుత్వం రావడంతోనే నీరు చెట్టు కింద పనులు చేసిన వారికి కష్టాలు మొదలయ్యాయని, సుమారు రూ.1,216.84కోట్ల బిల్లులు చెల్లించ కూడదనే దుర్మార్గమైన నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. తర్వాత కోర్టు కేసు లతో మెట్టుదిగినా విజిలెన్స్ తనిఖీల పేరుతో వేధింపులకు పాల్పడి బిల్లులన్నీ పెండింగ్‌లో ఉంచారన్నారు. వాటికి సంబంధించి కూటమి ప్రభుత్వం రాగానే ఆగస్టులో రూ.256 కోట్లు కేటాయించారన్న జీవీ ఇప్పుడు మంత్రివర్గం ఆమోదంతో మిగిలిన బకాయిలు కూడా చెల్లింపులు చేసే అవకాశం వచ్చిందన్నారు. సీఎం చంద్ర బాబు ఇలా కబ్జాల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకుని రావడం ద్వారా ప్రజల్లో వారి ఆస్తులు వారివే అనే నమ్మకాన్ని పెంచడానికి వీలవుతుందని అభిప్రాయపడ్డారు.

గ్రామ సభలో 37 అర్జీలు స్వీకరణ

విశాలాంధ్ర-పెదనందిపాడు: మండల పరిధిలోని పాలపర్రు గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ షేక్ కరిముల్లా బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో భూ సమస్యలకు సంబంధించి 37 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచడం సరికాదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేయకుండా ఇష్టారాజ్యంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచడం సరికాదని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి హితవుపలికారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న భూముల రిజిస్ట్రేషన్ విలువలు కన్నా వాస్తవ భూముల ధరలు చాలా తక్కువగా ఉన్నాయని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఏకపక్షంగా భూముల విలువలు 20 శాతం నుంచి 50 శాతం వరకు పెంచనున్నారంటూ వార్తలొస్తున్నాయని, ఇలాపెంచుకుంటూ పోతే అమ్మకం, కొనుగోలుదారులు భూములు రిజిస్ట్రేషన్ చేయించకోకుండా తాత్కాలికంగా అగ్రిమెంట్లు రాత కోతలకు పరిమితమవ్వాల్సి వస్తోందన్నారు. పిల్లల విద్య, పెళ్లిళ్ళు ఇతరత్రా అవసరాల కోసం భూములు విక్రయించు కుందామనుకుంటున్న మధ్యతరగతి వారు ఇతరత్రా అన్ని రకాల టాక్స్‌ల మూలంగా తీవ్రంగా నష్టపోతున్నారని, ఆస్తుల బదలాయింపుకు గుర్తింపుగా తక్కువలో ఉంచాల్సిన రిజిస్ట్రేషన్ రుసుములను మధ్యంపై వచ్చే ఆదాయం కన్నా ఎక్కువ ఆదాయాన్ని రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రాబట్టాలని చూడటం దారుణమని ఖండించారు.

పాస్టర్‌ల అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే జూలకంటి

విశాలాంధ్ర-మాచర్ల : పాస్టర్ల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. స్థానిక సరిశెట్టి కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన నియోజకవర్గ స్థాయి పాస్టర్ల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి నివేశన స్థలాలతో పాటు గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డిని పూలమాలలు, దుశ్శాలువాలతో పాస్టర్లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాస్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ డైరెక్టర్‌గా రామారావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ (ఇన్ చార్జ్)గా బుధవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామారావును గాంధీ పార్క్‌లోని ఆయన కార్యాలయంలో ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదుల మాడి మధుబాబు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రామారావుకు పుష్ప గుచ్ఛమిచ్చి సత్కరించారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ రామారావు మాట్లాడుతూ మీకు కావాల్సిన సౌకర్యాలు కమిషనర్‌తో మాట్లాడి ఇప్పిస్తానని, అదేవిధంగా మీరు కూడా శక్తివంచన లేకుండా విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్ల డేవిడ్ పాల్, దేశవత్ నరేష్, ఎస్తేరు, అశోక్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు నగరపాలక సంస్థ

'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

RFP నెం.05/2024-25 తేది: 07-11-2024

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ విధానము ద్వారా టెండర్లను రిజిస్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండరు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement market place) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ RFP నెం.05/2024-25 తేది: 07-11-2024

మొత్తం పనుల సంఖ్య	- 04
టెండరు బిడ్‌లు కనపడు తేదీ	- 07-11-2024 ఉ॥ 10:30 గం॥లకు
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరు తేదీ	- 22-11-2024 సా॥ 03:00 గం॥లకు
టెండరు బిడ్‌లను తెరచు తేదీ	- 22-11-2024 సా॥ 3:30 గం॥లకు

కమిషనర్,
నగరపాలక సంస్థ, గుంటూరు

దావా నోటీసు
మహారాజశ్రీ మైలవరం జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S.No.127/20

పిటీషన్
Kavuri Amma Rao - వాది
And
Nagulla Hari Prasad, S/o. Ragavaiah, 45 Years, Citycable Business, R/o. Duggiralapadu (V) (Md), Guntur (Dt) - ప్రతివాది

పైన తెలిపిన నంబరు దావాలో ప్రతివాది అయిన మీరు కోర్టులో హాజరు అగుటకు వాయిదా నిమిత్తం ది. 24-12-2024 ఉదయం గం. 10.30నిలకు పై శ్రీకోర్టువారి ముందు మీరు స్వయముగాకాని మీ తరపున న్యాయవాది గారి ద్వారాగాని పై కోర్టుకు మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 24-12-2024

పావులూరి వెంకట శేషగిరిరావు,
పావులూరి పద్మశ్రీ, న్యాయవాదులు,
మైలవరం. సెల్ : 9848211112

దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం, తూములూరు గ్రామ కాపురస్తులు తిరుమలశెట్టి సాంబశివరావు గారి భార్య తిరుమలశెట్టి కోటేశ్వరమ్మ (సెల్: 98666 27438) తెలియజేయునది:- నా పేరిట గల బాపట్ల డి.నెం.802/3 నందలి య.0-26 సెంట్లు భూమి యొక్క ఒరిజినల్ దఖలు దస్తావేజు నెం.3367/2011 (బాపట్ల ఎస్ఆర్ఓ) ది.02-10-2024న ముప్పాళ్ళ మండలం, మాదల గ్రామంలో ఇల్లు ఖాళీ చేస్తున్న సందర్భంలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

సయ్యద్ నజీర్ అహ్మద్‌కు 'సాహితీ పురస్కారం'

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించిన "ఆజాద్ హింద్ ఫౌజ్ ముస్లిం పోరాట యోధులు" (484 పుటలు) చరిత్ర గ్రంథానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం "సాహితీ పురస్కారం" ప్రకటించింది. ఈ పురస్కారం క్రింద 20,116 రూపాయల నగదు, పురస్కార జ్ఞాపికను హైదరాబాద్, నాంపల్లి లోని విశ్వ విద్యాలయానికి చెందిన నందమూరి తారక రామారావు కళామందిరంలో నవం బరు 12వ తేదిన జరగనున్న పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో నశీర్ అహ మ్మద్‌కు అందజేస్తామని విశ్వ విద్యాలయం సహాయ సంచాలకులు శ్రీ రింగు రామ మూర్తి తెలిపారు. ప్రధానోత్సవ కార్యమానికి ముఖ్యఅతిథిగా తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహా దారులు డాక్టర్ కె.వి. రమణాచారి ఐఏఎస్, విశిష్ట అతిథిగా విశ్వవిద్యాలయం పూర్వపు ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్‌రావు హాజరు కాను న్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రస్తుత ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్‌రావు కార్యక్ర మానికి అధ్యక్షత వహించనున్నారు. ఆయన రాసిన పలు గ్రంథాలు ఆంగ్లం, హిందీ, ఉర్దూ, కన్నడ, తమిళం, గుజ రాతీ భాషల్లో అనువాదమయ్యాయి. చరిత్ర రచనా రంగం లో సయ్యద్ నశీర్ అహమ్మద్ కృషికి గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2017లో ఆయనకు "కీర్తి పురస్కారం" అందజేసి సత్కరించింది. ప్రస్తుతం "సాహితీ పురస్కారం"తో నశీర్ అహమ్మద్‌ను తెలుగు విశ్వ విద్యాలయం మరోమారు గౌరవించటం పరిశోధనాత్మక చరిత్ర రచనా రంగాన నశీర్ ప్రతిభకు తార్కాణం కాగలదు.

నెలాఖరుకి రోడ్ల ప్యాచ్ వర్క్‌లు పూర్తే లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నవంబర్ నెలాఖరు నాటికి రోడ్ల ప్యాచ్ వర్క్‌లు పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యా చరణ మేరకు పనులు వేగంగా జరుగుతున్నాయని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గుంటూరు నగర ంలో జరుగుతున్న మరమత్తు పనులపై డివిజన్ల వారీగా ఇంజినీరింగ్ అధికారులతో బుధవారం ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గుంటూరు నగరంలో రహదా రులపై వార్డ్ సచివాలయాల వారీగా 3 వేల వరకు ప్యాచ్ లు, రోడ్ మరమత్తులను చేయాల్సిన వాటిని గుర్తిం చా మని, వాటికి డివిజన్ల వారీగా సుమారు రూ.2.56 కోట్లతో అంచనాలు సిద్ధం చేసుకొని, డిశంబర్ 15 నాటికి పూర్తి స్థాయిలో మరమత్తులు చేపట్టడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే సుమారు 1200 ప్యాచ్ వర్క్‌లు పూర్తి చేశామన్నారు. బ్రాడీపేట 4వ లైన్‌లో నూతన బీటీ రోడ్‌ని ఎండ్ టు ఎండ్ ఏర్పాటు చేస్తున్నా మన్నారు. అలాగే నగరంలోని నల్లచెరువు మెయిన్ రోడ్, వీఐపీ రోడ్, పాత గుంటూరు బాలాజీ నగర్, తారకరామ నగర్, అంబేద్కర్ నగర్, ఆనందపేట, సంగడిగుంట, లాంచెస్టర్ రోడ్, ఐపీడీ కాలనీ, ప్రజల అవసరాల రీత్యా నూతన డ్రైన్లు, కల్వర్ట్‌ల నిర్మాణ అవసరాలను గుర్తిస్తే ప్రతి పాదనలు సిద్ధం చేయాలని ఆదేశించామని తెలిపారు. ఏఈల వారీగా ప్యాచ్ వర్క్ పనులు నాణ్యతతో జరిగేలా పర్యవేక్షణ చేయాలని, లోపాలు వస్తే సంబంధిత ఇంజినీ రింగ్ అధికారులు,కాంట్రాక్టర్లు భాధ్యత వహించాలన్నారు.

కళాశాల అభివృద్ధికి బొబ్బిలి సేవలు దోహదం

- సీపీఐ నాయకులు తెలనాకుల సత్యనారాయణ

విశాలాంధ్ర-దాచేపల్లి : నారాయణపురంలోని పీవీకే, కేపీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి జంతు శాస్త్రం అధ్యాప కులు బొబ్బిలి వెంకటేశ్వర్లు సేవలు ఎంతగానో దోహదపడుతు న్నట్లు సీపీఐ సీనియర్ నాయకుడు, మహాత్మాగాంధీ విద్యాభివృద్ధి ట్రస్టు చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ పేర్కొన్నారు. పంద్రాగస్టు నాడు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా స్థానిక కళాశాల అధ్యా పకులు బొబ్బిలి వెంకటేశ్వర్లు ఉత్తమ సేవా అవార్డు అందుకున్న విషయం విదితమే. ఈ సందర్భంగా బుధవారం కళాశాల ప్రాంగ ణంలో ఆయనకు ఏర్పాటు చేసిన సన్మాన సభకు ప్రిన్సిపాల్ టీజే చంద్రశేఖర్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన తెలనాకుల సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం ఇతోధికంగా సేవలు అందిస్తున్న అధ్యాపకులు వెంకటేశ్వర్లు అభినందనీ యులన్నారు. మూడేళ్ల నుంచి ఇక్కడ పనిచేస్తున్న అధ్యాపకులు బొబ్బిలి వెంకటే శ్వర్లు ప్రకాశం జిల్లా మర్రిపూడి, మాచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేశారు. పల్నాడు జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా కూడా చేస్తున్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో అధ్యాపకులు జ్వాలాంబ, వెంకటరెడ్డి, నరసింహారావు, రవికుమార్, స్వాతి, ఝాన్సీ రాణి, వాసు, కోటేశ్వరి, రవి, నర్మద, సీపీఐ సీనియర్ నాయకుడు బుర్రి కృష్ణారెడ్డి, సీపీఐ దాచేపల్లి మండల సెక్రెటరీ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కొమెర వెంకట్రావు, ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, సీపీఐ గురజాల నియో జకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, ఏఐవై ఎఫ్ గురజాల నియోజకవర్గ కార్యదర్శి పత్తిపాటి వెంకట నాగ రాజు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పెరు మాళ్ళ శివన్నారాయణ, సీపీఐ నాయకులు షేక్ గాలీసా, ఎర్ర భాస్కర్, మురికిపూడి సర్వయ్య, తమ్మిశెట్టి శ్రీరాములు, లంకా శాంతితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు 100 రోజులు పని కల్పించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు 100 రోజులు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ పథకం జిల్లా పీడీ పి.సిద్ధలింగమూర్తి అన్నారు. మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ, మిని గోకులం, పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులు జిల్లాల్లోని 28 మండలాల్లో శరవేగంగా కొనసాగుతున్నాయని, జిల్లా మొత్తం 630 పనులకు రూ.70.84 కోట్లు నిధులు కేటాయిం చడం జరిగిందని, వీటలో 134 పనులకు గ్రౌండింగ్ పూర్తయి, 18 పనులు ఇప్పటికే పూర్తయి నాయని తెలిపారు. అదే విధంగా జిల్లా మొత్తం మీద 706 మిని గోకులం షెడ్లు మంజూరు కాగా, 96 షెడ్లకు గ్రౌడింగ్ పూర్తి కాగా ప్రస్తు తానికి 4 షెడ్లు నిర్మాణం పూరయి ందని తెలిపారు. పనులను నెలాఖరులోపు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఇర్లపాడులో ఉపాధి హామీ నిధులు రూ. 10లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించి కొలతలు తీశారు. అదే విధంగా గోకులం షెడ్లు నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. అక్కడే ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు సర్పంచి రమాదేవి, ఏపీడీ బూసిరెడ్డి, ఏపీవో కె. రామారావు, పంచాయతీరాజ్ ఎఇ వెంకటేశ్వరస్వామి, జెసీ సుధాకర్, టీఏ రోజా, అశోక్ ఉన్నారు.

అంగన్వాడీ కార్యకర్తకు మెమో జారీ

విశాలాంధ్ర-మాచర్ల: అంగన్వాడి కార్యకర్తలు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకు నేది లేదని సూపర్వైజర్ వి దుర్గా హెచ్చరించారు. పట్టణంలోని మూడవ వార్డు అంగన్వాడి సెంటర్ ను బుధవారం ఆమె తనిఖీ చేశారు. సూపర్వైజర్ వి.దుర్గ మాట్లాడుతూ సెంటర్ నిర్వాహకు రాలు సమయపాలన పాటించడం లేదని, అదేవిధంగా విద్యార్థుల అటెండెన్స్ పట్టికలో రాని విద్యార్థులను వచ్చినట్లుగా దిద్దినట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు సదరు ఉపాధ్యాయినికి మెమో జారీ చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీ సెంటర్ల నుంచి తాను ముడుపులు తీసుకున్నట్లు వచ్చిన కథనం అవాస్తవమని స్పష్టం చేస్తూ, కావాలని కొందరు తప్పుడు సమాచారాన్ని మీడియాకు అందించారని సూపర్వైజర్ దుర్గా తెలిపారు.

మలేరియాపై జాగ్రత్తలు అవసరం

విశాలాంధ్ర-రెంటచింతల : మలేరియా టెస్ట్‌పై పూర్తి స్థాయి జాగ్రత్తలు తీసుకో వాల్సిన అవసరం ఉందని జిల్లా మలేరియా నివారణ అధికారి రవి రత్నాకర్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి మలేరియా ల్యాబ్‌లోని రికార్డు లను పరిశీలించారు. ఈ సందర్భంగా టెస్టుల గురించి మలేరియా ల్యాబ్‌లోని టెక్నీషియన్‌ని అడిగి తెలుసుకు న్నారు. పరీక్షలు ఎన్ని రకాలు చేస్తున్నారు? అలాగే రిపోర్టు ఎప్పుడు ఇస్తున్నారని ప్రశ్నించి మలేరియా పరీక్షలు పూర్తి స్థాయి జాగ్రత్తగా చేయాలని సూచించారు. మండలంలో మలేరియా స్థితిగతులపై వైద్యాధికారితో చర్చించారు. మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య సిబ్బంది చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అలాగే మలేరియా నిర్ధారణ, నిర్మూలనకు హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్లు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద్య సేవలు అందించడంలో సిబ్బంది ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ హేమ, మలేరియా సూపర్వైజర్ అంకమరావు, రమాదేవి, ఆంజనేయులు, కోటేశ్వరరావు, లక్ష్మీ ప్రసన్న, మహేష్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

విశాలాంధ్ర-పెదనందిపాడు: మండల అభివృద్ధిపై స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎమ్మెల్యే బూర్ల రామాం జనేయులు బుధవారం మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులతో మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేసిన ఏర్పాట్లపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులను మందలించి పద్ధతి మార్చుకొని మండల స్థాయి అధికారులు అందరూ సమన్వయంతో పనిచే యాలని సూచించారు. సమా వేశంలో ఆయన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలను పెంచా లని, పాఠశా లల్లో ప్లేగ్రౌండ్ లను అభివృద్ధి చేయాలని, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులను పెంచాలని అధికారులను నిర్దేశించారు. ముఖ్యంగా విద్యా, వైద్యంపై అలసత్వం వహించవద్ద న్నారు. అన్ని శాఖలపై సమీక్ష నిర్వహించి ఉన్న వనరులు, నిధుల గురించి తెలుసుకున్నారు. కార్యక్ర మంలో తహసిల్దార్ పి.శంకర్ బాబు, ఎంపీడీవో జి.లక్ష్మీదేవి, ఎస్సై అద్దంకి మధు పవన్, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పల్నాడు బాలోత్సవ వేడుకల గోడప్రతుల ఆవిష్కరణ

విశాలాంధ్ర-శావల్యాపురం: పల్నాడు బాలోత్సవం కమిటీ వారి ఆధ్వర్యంలో నర్సరావుపేటలోని పీఎన్సీ అండ్ కేఆర్ కళాశాలలో డిసెంబర్ 13, 14 తేదీలలో జరగనున్న జిల్లా స్థాయి అంతర పాఠశాలల సాంస్కృతిక పోటీలను విద్యార్థు లంతా సద్వినియోగం చేసుకోవాలని పల్నాడు జిల్లా బాలో త్సవం వినుకొండ నియోజక వర్గ కన్వీనర్ బీవీ నాగేశ్వ రరావు పిలుపునిచ్చారు. శావల్యాపురం జడ్పీ పాఠశాల్లో పల్నాడు బాలోత్సవం వేడుకల గోడప్రతులను ఆయన ఉపాధ్యాయులతో కలిసి బుధవారం ఆవిష్కరిం చారు. కన్వీనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మ కతను, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందింపజేసే ందుకు, భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలపై విద్యా ర్థులకు అవగాహన కల్పించేందుకు పల్నాడు బాలోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, పల్నాడు బాలోత్సవం నిర్వహక కమిటీ మెంబర్ వెంకట్, పాల్గొన్నారు.

కృష్ణబాబును కలిసిన ఏపీ హంస అసోసియేషన్ రాష్ట్ర నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న సమస్యలపై ఏపీ హంస అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరవ పాల్, రాష్ట్ర సెక్రెటరీ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.కిరణ్ ఆధ్వర్యంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎంటీ కృష్ణబాబుని బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఎఫ్ఆర్ఎస్ ఆప్ లో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ఎఫ్ఆర్ఎస్ హాజరుతో ఉద్యోగుల జీతాలలో కోత విధించడం అన్యాయమని, దానికి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు లేకుండా చేయమని కృష్ణబాబుకు వివరించారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఎఫ్ఆర్ఎస్ హాజరుతో కోత విధించిన జీతాలు తిరిగి చెల్లించమని కొత్తగా రెగ్యులర్ అయినా హెల్త్ అసిస్టెంట్ (మేల్/ఫిమేల్), ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగుల ప్రొబేషన్ ఒక్క సంవత్సరంకి తగ్గించి తగు ఆదేశాలు ఇవ్వాలని, సచివాలయం ఏఎన్ఎమ్స్ హాజరు కూడా 10-5 గంటల నుంచి 9-4 గంటలకు మారుస్తూ వారి హాజరు కూడా వైద్య ఆరోగ్యశాఖ పరిధి లోకి మార్చాలని సచివాలయం ఏఎన్ఎమ్స్ (గ్రేడ్-3 నుంచి ఎంపిహెచ్ఎ (ఫిమేల్), గ్రేడ్-2 ప్రమోషన్‌కు సంబంధించి ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయించాలని కృష్ణబాబుకు వివరించారు. స్పందించిన కృష్ణబాబు వైద్య ఆరోగ్యశాఖలోని ఉద్యోగుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానన్నారు.కృష్ణబాబును కలిసిన వారిలో ఏపీ హంస గుంటూరు జిల్లా అధ్యక్షులు బి.నాగవర్ధన్, మహమ్మద్ షరీఫ్ తదితరులు ఉన్నారు.

రేపు మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-తాడికొండ : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ కె.సమతా వాణి బుధవారం తెలిపారు. మండల అభివృద్ధిపై సమీక్ష ఉంటుందని అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఇంటిగ్రేటెడ్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పాత గుంటూరులోని అసంపూర్తి నిర్మాణంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ పరిశీలించారు. 90 సెంట్ల విస్తీర్ణంలో గత ఐదు ఏళ్ళ క్రితం రూ.3 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం ఉన్నటువంటి బిల్డింగ్ స్ట్రక్చర్ నిర్మాణానికి రూ.2.10 కోట్లు ఖర్చు పెట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.అనిల్ కుమార్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు మరో రూ.90 లక్షలు ఖర్చు అవుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి సోషల్ వెల్ఫేర్ గ్రాంట్ ద్వారా బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ ఏడాది డిసెంబర్ 15వ తేది లోపు బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తిగా చేపట్టి అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. లైబ్రరీలో లైట్లు, ఫ్యాన్ల కొరత ఉందని లైబ్రరీలోని పాఠకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సమకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. డివిజనల్ ఇంజనీర్ బీఎ రవీంద్ర, గుంటూరు తూర్పు మండల తహశీల్దార్ నగేష్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారిణి చెంచులక్ష్మీ, గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

వైసీపీకి బలమైన సామాజికవర్గం ఎస్సీలే

- జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ విభాగం సమావేశంలో మాజీమంత్రి అంబటి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన సామాజిక వర్గం ఎస్సీలేనని మాజీమంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు అన్నారు. పార్టీలోని ఎస్సీ నాయకులు పార్టీ గెలుపు కోసం నిరంతరం పని చేయడంలో ముందు వరసలో ఉంటారని, అటువంటి ఎస్సీ సామాజికవర్గ నాయకులను రానున్న కాలంలో గుర్తించి వారిని పార్టీలో మరింత ఉన్నత స్థాయిలో ఉంచుతామన్నారు. బుధవారం గుంటూరు నగరంలోని రాజేంద్రనగర్‌లో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయం నందు అంబటి రాంబాబు అధ్యక్షతన గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ విభాగ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంబటి రాంబాబు భవిష్యత్తులో పార్టీ బలోపేతం, కమిటీల ఏర్పాట్లు గురించి చర్చించారు. కార్యక్రమం లో ఏఎంసీ మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ, పార్టీ నాయకులు ఆనంద్, ప్రేమ్ కుమార్, ఏటుకూరు విజయసారథి, మేరీ కుమారి, పిల్లి మేరి రమణి, జొన్నలగడ్డ రత్నకుమారి, కందుకూరు జ్యోతి, బెంజిమెన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో అర్జీలను పరిష్కారించాలి



విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజకవర్గం లోని బ్రాహ్మణపల్లి రెవిన్యూ గ్రామంలో రీసర్వే సందర్భంగా తమ భూములు పెద్ద ఎత్తున తగ్గించి ఇతరులకి ఎక్కించడం, దీనిలో పెద్ద ఎత్తున అవినీతి చోటు చేసుకోవడం, దీనిపై రైతులు గతంలో ఆందోళన చేయటం జరిగింది. ఈ గ్రామ సభలో ఇచ్చే అర్జీలకి పరిష్కారం చూపాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సంవత్సరాల తరబడి తమ భూములు తగ్గించారు. సరి చేసి ఆన్‌లైన్ చేయాలని రైతులు మొరపెట్టుకుంటున్న నేటి వరకు చెలించని అధికారులు, ఇకనైనా తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. అర్జీలు ఇచ్చినవారు వై. వెంకటేశ్వరరావు, సురభి లక్ష్మి, నిసంకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉషా బాక్సింగ్ అండర్-17 కేటగిరిలో

పావనికి గోల్డ్ మెడల్

అభినందించిన కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పాఠశాల స్థాయిలోనే పిల్లలు క్రీడలపై దృష్టి సారించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి అన్నారు. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదిన శ్రీకాకుళంలో జరిగిన ఉషా బాక్సింగ్ అండర్-17 బాలికల 56 కేజీల విభాగంలో గుంటూరుకి చెందిన చిన్నపోతుల పావని గోల్డ్ మెడల్ సాధించడంపై కోట మాల్యాద్రి హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. గుంటూరు బీఆర్ స్టేడియంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కోచ్ బి.నరసింహారావు, చిన్నపోతుల పావనిని నగరంలోని ప్రముఖులు సన్మానించారు. కోట మాల్యాద్రి మాట్లాడుతూ స్కూలు స్థాయిలోనే పిల్లల మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. ఇలాంటి క్రీడలను నేర్పిస్తున్న కోచ్‌ల సేవలు అభినందనీ యమని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగిన ఈ క్రీడా పోటీల్లో గుంటూరు నగరానికి గోల్డ్ మెడల్ సాధించిన పావని భవిష్యత్తులో జాతీయస్థాయిలో మరెన్నో గోల్డ్ మెడల్స్ సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సిల్వర్ మెడల్ గెలిచిన చిన్నపోతుల హరీష్‌ని కూడా అభినందించారు. కోచ్ నరసింహారావు మాట్లాడుతూ అఖిలభారత స్థాయి పోటీలు జమ్మూ అండ్ కాశ్మీర్‌లో జరుగుతున్నా యని, వాటికి పావని ఎన్నికైందని అక్కడ కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నానన్నారు. ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు శ్రీను, చిన్నపోతుల విజయ్ కుమార్, కిరణ్, చిరంజీవి, శీను, కిషోర్, కొండారెడ్డి శ్రీనివాస్, డి.రామారావు, టి.అంతోని, ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మంత్రి సవిత మానవత్వం

- తాడేపల్లి హైవేపై రోడ్డు ప్రమాదం
- నలుగురు మహిళలను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు
- క్షతగాత్రులను తన వాహనంలో ఎన్ఆర్ఐకి తరలించిన మంత్రి
- అనంతరం ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శ
- మెరుగైన వైద్యమందించాలని వైద్యులకు ఆదేశం

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత మరోసారి మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నలుగురు మహిళలను తన వాహనంలో స్వయంగా దగ్గరుండి ఆసుపత్రికి తరలించారు. బుధ వారం సాయంత్రం తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లి జయభేరి అపార్టుమెంట్‌లో పని కోసం వచ్చిన నలుగురు మహిళలు తమ ఇళ్లకు బయలుదేరారు. జయభేరి అపార్టుమెంట్ ఎదురుగా ఉన్నహైవేను దాటుతుండగా, విజయవాడ నుంచి గుంటూరు వెలుతున్న ఆర్టీసీ బస్సు నలుగురు మహిళలను ఢీకొట్టింది. దీంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో అదే సమయంలో అటుగా వెలుతున్న మంత్రి సవిత తక్షణమే స్పందించారు. క్షతగాత్రులను ఓదర్చుతూ తాను ఉన్నానని భరోసా కల్పించారు. 108 వాహనం వచ్చే వరకు ఆగకుండా, క్షతగాత్రులను తన వాహనంలోనే మంగళగిరి ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు. ఇంకో వాహనంలో మంగళగిరిలోని ఎన్ఆర్ఐ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యమందించాలని వైద్యులకు ఆదేశించారు. ఓ మహిళ పరిస్థితి తీవ్రంగా ఉందని వైద్యులు తెలిపారు. తక్షణమే స్పందించి, క్షతగాత్రులను తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించిన మంత్రి సవితపై వాహనదోదకులు, స్థానికులు ప్రశంసలు కురిపించారు. రోడ్డు ప్రమాదంతో తాడేపల్లి హైవేపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. గాయపడిన వారు ఆదిలక్ష్మి, నారాయణమ్మ, సరస్వతి, నారాయణమ్మ అని జయభేరి సిబ్బంది తెలిపారు.

జపాన్ పర్యటన పూర్తి చేసిన విద్యార్థులను అభినందించిన వీసీ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యంలోని ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విభాగపు విద్యార్థులు ఎస్‌కే సమీర్, త్రిపురనేని వసంత బాబులను ఉపకులపతి ఆచార్య కె.గంగాధర రావు, రెక్టార్ ఆచార్య కె.రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలంలు బుధవారం అభినందించారు. జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ ఆహ్వానం మేరకు వారం రోజులు సకురా సైన్స్ ప్రోగ్రాంలో భాగంగా వర్సిటీ విద్యార్థులు జపాన్‌లో పర్యటించారు. వారం రోజుల వీరి పర్యటనలో ఎన్నో కొత్త విషయా లను నేర్చుకున్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు. విద్యార్థులను అభినందించిన వీసీ మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం 2014 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జపాన్‌లోని టయోమా రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా స్టూడెంట్స్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంకు ఇరువురు విద్యార్థులు జపాన్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఏజెన్సీ వారి ఆహ్వానం మేరకు టయోమా రాష్ట్రంలో పర్యటించారని పేర్కొన్నారు. అక్టోబర్ 22 నుంచి 26 వరకు టయోమా రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర, కేంద్ర విశ్వవిద్యాలయాలను సందర్శించి అక్కడ ఎడ్యుకేషన్, రీసెర్చ్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ గురించి అధ్యయనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, కోఆర్డినేటర్స్ డాక్టర్ చింక తిరుమలరావు, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ జి.ప్రతిభ, డాక్టర్ ఆర్ఎస్ శ్రీనివాస్, డాక్టర్ వి.బాలాజీ, డాక్టర్ సతీష్, డ్రోన్ టెక్నాలజీ ఇంక్యుబేషన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎండీ తౌసిఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ పాలకమండలి సభ్యుడుగా 'జంగా' ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-దాచేపల్లి : టీటీడీ పాలక మండలి చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు, సభ్యులు జంగా కృష్ణమూర్తితో పాటు మిగతా సభ్యులందరూ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. అందరి చేత ఈఓ శ్యామలరావు ప్రమాణ స్వీకారం చేయిం చారు. అనంతరం అందరూ కలిసి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలోనే గురజాల మాజీ ఎమ్మెల్యే, దాచేపల్లి మండలం గామాలపాడుకు చెందిన జంగా కృష్ణమూర్తి తన కుటుంబ సభ్యులతో సహా వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సర్కారీ వారి పాట బాదుడే బాదుడు : కాంగ్రెస్

విశాలాంధ్ర-దాచేపల్లి : ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ప్రజలపై కూటమి ప్రభుత్వం ఇప్పుడు విద్యుత్ చార్జీల భారాన్ని మోపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి కరాలపాటి జానీ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. సర్దుబాటు చార్జీల పేరుతో ఇప్పటికే రూ 6,072 కోట్ల మేరకు విద్యుత్ భారాన్ని మోపినట్లు పేర్కొన్నారు. అవి చాలవన్నట్లు మళ్ళీ ఇప్పుడు తాజాగా ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో రూ 11,826 కోట్ల మరో భారాన్ని మోపడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమైందని ఆరోపించారు. ఇప్పటికైనా ఎన్నికల హామీని గుర్తుకు తెచ్చుకొని ప్రజలపై మోపుతున్న భారాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నట్లు విమర్శించారు.

కాకాని శివాలయ వైదిక కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-పెదకాకాని : శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో బుధవారం ఉదయం వైదిక కమిటీ, ఆగమ కమిటీ ఏర్పాటు జరిగిందని ఆలయ ఉపకమిషనరు, కార్యనిర్వహణాధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు. పొత్తూరి సాంబ శివరావు, ఆలయ స్థానాచార్యులు అధ్యక్షులుగా, సభ్యులుగా పొత్తూరి లక్ష్మీనారాయణ వరప్రసాదు, ప్రధాన అర్చక, చదలవాడ జాలయ్య, ఉప ప్రధాన అర్చక, పేటేటి ధనమహేశ్వరప్రసాదు, ఉప ప్రధాన అర్చక, చదలవాడ శివశంకరశాస్త్రి, ముఖ్య అర్చక, వ్యాకరణం గణపతిశర్మ, బుగ్వేదం వేదపండితులు ఉన్నారని ఆలయ ఉపకమిషనరు తెలిపారు. ఆలయంలో పూజ విధానాలకు ముఖ్యమైన మతపరమైన విషయాలపై నిర్ణయాలు తీసుకోవడంలో, ఆలయ ఆచారాలు, సేవలను నిర్వర్తించే విధానం, స్థిరీకరణ యాగాలు, కుంభాభిషేకాలు, ఇతర వైదిక కార్యక్రమాల నిర్వహణకు ముహూర్తాలు, పండుగలు, నూతన సేవలు ప్రవేశ పెట్టడానికి ప్రతిపాదించడం కోసం వైదిక కమిటీ నిర్ణయం తీసుకుంటుందని ఆలయ ఉపకమిషనరు తెలిపారు.

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో నూతన పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లోని వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాల అధ్యాపకురాలు, ఫార్మా కాగ్నసి హెచ్ ఓ డి డాక్టర్ పి రవిష ఏ షార్ట్ గైడ్ టు క్లినికల్ ఫార్మకోకైనటిక్స్ అనే అంశంపై పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకంలో ఔషధం శరీరంలోకి ప్రవేశించాక పని చేయు విధానాన్ని తెలియజేశారు. రోగి వయస్సును బట్టి ఔషధం మోతాదుని ఎలా నిర్ణయించాలి అలాగే పలు ఔషధాలు ఒకేసారి వేసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విపులంగా వివరించారు. ఈ పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణ్ రావు తో పాటు విభాగాధిపతుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి రవిషకి ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టి బాలకృష్ణ, బి సత్య శ్రీ, టి శ్రావణి, వి ఎల్ వినోద్ కుమార్, డాక్టర్. ఏ సాయి ధాత్రి, ఏ పరిమళ, డాక్టర్ వి రజనీ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

మొవ్వ శివాలయంలో కార్తీక వనసమారాధన

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ వాసవి ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మొవ్వలోబుధవారంకార్తీక వన సమారాధన అత్యంత భక్తిశ్రద్ధలతోనిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక దామోదరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యుల పిల్లలు ఆటపాటలతో గడిపారు.అలాగే ఈ సందర్భంగా వెయ్యి మందికి పైగా అన్న సమారాధన నిర్వహించారు. ఆ సంఘ సభ్యుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి పలువురుహాజరైనారు.

రెండు కొత్త 7-సీటర్ వేరియెంట్స్ తో హెక్టార్ శ్రేణిని విస్తరించిన జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్స్

విశాలాంధ్ర-విజయవాడ. లబ్బీపేట: రెండు కొత్త 7-సీటర్ వేరియెంట్స్ తో హెక్టార్ శ్రేణిని జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటర్స్ ఇండియా విస్తరించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.ప్రీమియం ఎస్ యువి అనుభవాన్ని కోరుకునే కస్టమర్ల కోసం విశాలమైన ఆప్షన్ ను అందిస్తుందన్నారు. సివిటి ట్రాన్స్ మిషన్ తో జత కలిసిన 1.5 టి పెట్రోల్ ఇంజన్ ద్వారా ద సెలక్ట్ ప్రో మద్దతు చేయబడి, సాఫీ సమర్థవంతమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తోందన్నారు. ఎస్ యువి ఔత్సాహికుల అంచనాలకు అనుగుణంగా ఉంటాయి అధిగమించడాన్ని కొనసాగిస్తాయని మేము విశ్వసిస్తున్నామనీ సతీందర్ సింగ్ బజ్వా, ఛీఫ్ కమర్షియల్ అధికారి, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా అన్నారు.పోటీయుతమైన ధరతో, హెక్టార్ కొత్త వేరియెంట్లు రోడ్డు పై తమ ఆధిపత్యంవహించే ఉనికి, ఆధునిక టెక్నాలజీ మరియు గొప్ప డ్రైవింగ్ సౌకర్యం సహా అన్ని కీలకమైన ఫీచర్లు మరింత అందుబాటులో ఉండేలా చేయడంతో హెక్టార్ ఒక ప్రముఖమైన ఎస్ యువిగా పేరు పొందిందన్నారు. కంపెనీ యొక్క ప్రీ-పెయిడ్ నిర్వహణ ప్యాకేజీలు మనశ్శాంతిని మరియు ఒత్తిడిరహితమైన యాజమాన్య అనుభవాన్ని అందిస్తాయన్నారు.

కొత్త డిజైర్ ప్రీ బుక్కింగ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు ప్రముఖ ప్యాసింజర్ వాహన తయారీదారు మారుతి సుజుకీఇండియా లిమిటెడ్ (ఎంఎస్ఐఎల్), తమ అత్యధికంగా అంచనా వేయబడిన 4వ తరానికి చెందిన డిజైర్ బుక్కింగ్స్ ప్రారంభం గురించి ప్రకటించింది. భారతదేశపు అత్యధికంగా విక్రయించబడే పొందికైన సిడాన్, సరికొత్త డిజైర్.. పురోగమించే డిజైన్, విభాగంలో మొదటి ఫీచర్లు, సాటిలేని విలువ ప్రతిపాదనతో విభాగంలో సంచలనం కలిగించడానికి సిద్ధంగా ఉంది. డిజైర్ బ్రాండ్ యొక్క గుర్తించదగిన వారసత్వం ఆధారంగా, ఈ కొత్త తరం మోడల్ భారతీయ మార్కెట్ కు సాటిలేని వాహనాలను అందించడానికి మారుతి సుజుకీ నిబద్ధతలో గణనీయమైన ముందడుగుని సూచిస్తోంది.మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ ఈ సందర్భంగా మాట్లాడుతూ సృజనాత్మకంగా రూపొందించిన ఫీచర్లతో ఆధునిక పవర్ ట్రైన్ ఆప్షన్స్ ను కలపడం ద్వారా, సరికొత్త డిజైర్ సాటిలేని అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు.

యోగా శిక్షణ

విశాలాంధ్ర-గన్నవరం : కొండపావులూరు గ్రామంలో ఎన్ డి ఆర్ ఎఫ్ పదవ బెటాలియన్ ఇంటర్ బెటాలియన్ వన్ మినిట్ డ్రిల్ మరియు యోగ శిక్షణ కార్యక్రమాలు మూడు రోజులుగా నిర్వహించడం జరిగిందని బెటాలియన్ ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్ వివిఎన్ ప్రసన్నకుమార్ తెలిపారు. ఒడిస్సా మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాల నుండి మూడు బెటాలియన్ టీంలు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నాయన్నారు. ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది యొక్క నైపుణ్య ప్రతిభను మరింత మెరుగుపరిచే విధంగా శిక్షణ అందించడం జరిగిందని, మానసికంగా ప్రశాంతమైన వాతావరణంలో మరింత చురుకుగా ఎన్టీఆర్ ఎఫ్ సిబ్బంది ఉండేవిధంగా రాసిన యోగ అభ్యాసన ద్వారా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మూడు రోజులుగా వివిధ కేటగిరీల వారీగా శిక్షణను అందించి పోటీలు నిర్వహించామని, గెలిచిన అభ్యర్థులు రన్నర్సులకు మెడల్స్ తో సత్కరించి ట్రోఫీలు అందించమన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం సిబ్బంది యొక్క నైపుణ్య శిక్షణను మెరుగుపరిచి మరింత దృఢంగా తయారు చేసే విధంగా మరిన్ని క్యాంపులు ఏర్పాటు చేస్తామని ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్ తెలిపారు.

మాదిగల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గన్నవరం : నవంబర్ 20 న విజయవాడలో జింఖానా గ్రౌండ్లో మాదిగ ఆత్మీయ సమ్మేళనం జరుగునని ఈ సమ్మేళనానికి ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ హాజరవుతారని గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్, ఏమ్మేస్పి బాధ్యులు మంద వేణు మాదిగ అన్నారు గన్నవరం టౌన్ లో మాదిగ ఆత్మీయ సమ్మేళనం కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ ఏం ఈ ఎఫ్ మరియు అనుబంధ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. స్థానిక నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు చేతుల మీదగా కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏం ఈ ఎఫ్ నాయకులు దేవరపల్లి విక్టర్ బాబు రాష్ట్ర రెల్లి సంఘ నాయకులు ధనియాల నాగరాజు గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ దేవరపల్లి ఏసుబాబు ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఎర్రగుంట వినోద్ మాదిగ కో ఇంచార్జ్ చిల్లిముంత కోటేశ్వరరావు మాదిగ బాపులపాడు మండల ఇన్చార్జ్ కొప్పుల కామేశ్వరరావు మాదిగ జంపన బుజ్జి మాదిగ దువ్వూరి రాజు ఉడుముల దుర్గారావు జంపన పాపారావు జంపన మరియమ్మ పులపాకా మరియమ్మని మొదలగు వారు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: ఈనెల 8 నుంచి 10 వరకు నంద్యాలలో జరగనున్న రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా స్త్రీ పురుషుల జట్లను జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ కార్యదర్శి వివివి.ప్రసాద్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను కృష్ణాజిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మురళి అభినందించి రాష్ట్రస్థాయి పోటీల్లో సైతం రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు.

బజాజ్ ఫిన్ సర్వ్ ఏఎంసి 'బజాజ్ ఫిన్ సర్వ్ కన్సప్షన్ ఫండ్'ని ప్రారంభించింది

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్) : బజాజ్ ఫిన్ సర్వ్ ఏఎంసి బజాజ్ ఫిన్ సర్వ్ కన్జప్షన్ ఫండ్ని ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది కన్దప్షన్ థీమ్ను అనుసరించి ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్, ఈ ఫండ్ నవంబర్ 8న సబ్ స్క్రిప్షన్ కోసం తెరవబడుతుంది మరియు కొత్త ఫండ్ ఆఫర్ వ్యవధి 22 నవంబర్ 2024న ముగుస్తుంది.బజాజ్ ఫిన్ సర్వ్ కన్వాషన్ ఫండ్ అనేది ట్రూ్యాటు లేబుల్ ఫండ్, ఇది అభివృద్ధి చెందుతున్న కన్షప్షన్ మెగాట్రెండ్లతో సమలేఖనం చేయబడిన రంగాలలో వ్యూహాత్మకంగా పెట్టుబడి పెడుతుంది. ఇవి భారతదేశం అంతటా కన్దప్షన్ అలవాట్లను రూపొందించే ప్రభావవంతమైన మెగాట్రెండ్లు, ఈ మార్పుల తరంగంలో, ఎఫ్ఎమ్ సి జి, ఆటోమొబైల్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, కన్స్యూమర్ గూడ్స్, హెల్త్కేర్, రియల్టీ, టెలికాం, పవర్ సర్వీసెస్ వంటి రంగాలలో అవకాశాలను గుర్తించడం ఈ ఫండ్ లక్ష్యం,

రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీసెస్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి సివిల్ సర్వీసెస్ పోటీలు బుధవారం ప్రారంభమైనట్లు ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్ ఏ అజీజ్ తెలిపారు. అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, చెస్, హాకీ, టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్ క్రీడాంశాలలో పురుషుల విభాగంలో 498 మంది, మహిళల విభాగంలో 156 మంది పోటీ పడినట్లు తెలియజేశారు. ఈ పోటీల్లో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా శిక్షకులు స్వామి, రవికుమార్, కే జగదీష్, ఐసాక్, వరలక్ష్మి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల స్థలాల్లో ఇల్లు నిర్మించుకోవాలి

విశాలాంధ్ర-కంచికచర్ల : నందిగామ నియోజక వర్గంలోని జగనన్న ఇళ్ల స్థలాలకు సదుపాయాలు లేకుండానే అధికారులు ఇల్లు నిర్మించుకోవాలని, లేకపోతే రానున్న 2025సంవత్సరం మార్చి నాటికి హౌసింగ్ కాలనీలు కూడా రద్దు చేస్తారని, కంచికచర్ల పంచాయతీ కార్యా లయ ఆవరణలో ఎంపీడీవో ఆధ్వర్యంలో హౌసింగ్ ఏఈ సచివాల ఇంజనీరింగ్ సంబంధిత అధికార సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయడమైనది.లబ్ధిదారులకు బేస్ మట్టమ్ కట్టి గతంలో ఒక్క రూపాయి ఎకౌంటు లో వేసి ఎకౌంటు చెక్ చేసి మిగతా డబ్బులు ఎకౌంట్లో పడ కుండా ఆగిపోయిన లబ్ధిదారులు ఎంతో మంది ఉన్నారు. అంతేకా కుండా కొంతమంది సదుపాయాలు లేని కారణంగా స్థలాలలో ఇంటి నిర్మాణం ప్రారంభించకుండా ఖాళీగా ఉన్న స్థలాలు ఎక్కువగా ఉన్నాయి. ఇలాంటి జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధి దారులకు గత ప్రభుత్వంలో నే లబ్ధిదారుల పేరుమీద జగనన్న హౌసింగ్ కాలనీ లు మొత్తం శాంక్షన్ అయ్యి ఉన్నాయని,ఆ కాలనీ లో రూపాయి పడ్డ వారికి ఖాళీగా ఉన్న స్థలాలకి బేస్ మట్టం కట్టి ఆగిపోయి న కూడా 2025 మార్చి నాటికి కట్టుకోవాలని హౌసింగ్ బిల్లులు తీసుకోవాలని లేనిపక్షంలో క్యాన్సిల్ చేయడం జరుగుతుందని,తదుపరి హౌసింగ్ కాలనీ లబ్ధిదారునీ పేరు మీద ఇచ్చే అవకాశం లేదని మరియు ఏ లబ్ధిదారులైన సొంత డబ్బులు వెచ్చించి హౌస్ కట్టుకో వాల్సిన అవసరం వస్తుందని తెలియజేశారు.ఈ సమావేశానికి హాజరైన అతి కొద్దిమంది లబ్ధిదారు లు అధికారులను జగనన్న ఇళ్ల స్థలాలలో కనీసం నివాసం ఉండుట కు సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఇప్పటికే కాలనీలలో ఇల్లు నిర్మించు కొని నివాసం ఉన్న అతి కొద్ది మంది కుటుంబాలలో కొంతమంది సదుపాయాలు లేని కారణంగా వెను తిరిగి గ్రామంలోకి వెళ్లడం జరిగిందని తప్పనిసరిగా మాకు సదుపాయాలు రోడ్లు కరెంటు మంచినీరు డ్రైనేజీ ఏర్పాటు చేసి, లబ్ధిదారులకు ఈరోజు మీరు తెలియజేసిన విషయాలను మిగతా ప్రతి ఒక్క లబ్ధిదారులకు నోటీసుల ద్వారా తెలియజేయవలసినదిగా కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి మరొక రోజు సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంపీడీవో స్వయంగా జగనన్న అవుట్ సైట్ కి వెళ్లి పరిశీలించి లబ్ధి దారులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.తదుపరి సమావేశానికి ప్రతి ఒక్క లబ్ధిదారుల కు నోటీసు ద్వారా తెలియజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అధికారులు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ , పంచాయతీ సర్పంచ్ వేల్పుల సునీత,సచివాలయ ఇంజనీరింగ్ సంబంధిత అధికారులు, పంచాయతీ ఈవో బ్రహ్మం, నన్నపని నరసింహా రావు నాయకులు పాల్గొన్నారు.